www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 114 సోమవారం, సెప్టెంబర్ 07, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## రోడ్ల మీద కాదు.
# సభకు వస్తే సమాధానమిస్తాం



**హైదరాబాద్, సెప్టెంబర్ 06:** తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం పక్కదారి పడుతోందని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై మాట్లాడటం, ధర్నాలు చేయడం కాకుండా అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తాము సమాధానం చెబుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు. నాడు రేషన్ కార్డులు ఇస్తామని చెప్పామని, చెప్పినట్టుగానే ఇచ్చామనీ ఆయన అన్నారు. అలాగే అర్హులందరికీ పార్టీలు చూడకుండా రేషన్ కార్డులు మంజూరు చేశామని కూడా ఆయన చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని దుస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం అందిస్తున్నామని, పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తోందని మంత్రి గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్న ఆయన.. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఆ సౌకర్యాన్ని వినియోగించుకోవడం లేదా అని నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీలు.. కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నాయని ఆరోపించారు. విపక్షాల దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని హితవు పలికారు. కేటీఆర్, హరీశ్‌రావులు.. అధికార ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కంటే ముందుగా తమ ప్రభుత్వ హయాంలో ఇదే అంశాలపై నాటి సీఎం కేసీఆర్‌ను ఎందుకు అడగలేదని శ్రీధర్‌బాబు మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకత్వం ఇదే వైఖరిని కొనసాగిస్తే మరికొంతకాలం రోడ్లపైనే ఉండాల్సి వస్తుందన్నారు. చర్యలు తీసుకోవాలని ప్రజలే కోరుతున్నారు: మంప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ప్రజలే ఆయన్ను సభకు ఎందుకు రావడం లేదని ప్రశ్నిస్తున్నారన్నారు. 360 రోజులు విధులకు హాజరుకాకపోతే ఓ ఉద్యోగిని ఎలా తొలగిస్తారో.. అలాగే అసెంబ్లీకి హాజరుకాని అభ్యర్థులపైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో పేదలకు న్యాయం జరగలేదని ఆరోపించారు. 'అల్లుడు, బిడ్డ వస్తే ఎక్కడ పడుకోవాలి?' అని అప్పట్లో మాట్లాడిన కేసీఆర్.. ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లైనా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుస్తోందన్నారు. తమ హయంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు కూడా ఇచ్చామని చెప్పుకొచ్చారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలను ఎదుర్కొనే ధైర్యం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, విభజనను గతంలో అవహేళన చేసిన బీజేపీ నేతలకు తెలంగాణపై మాట్లాడే నైతిక హక్కులేదని వ్యాఖ్యానించారు.

## ఈహెచ్ఎస్
# అమల్లో రాజీ లేదు



**హైదరాబాద్, సెప్టెంబర్ 6 :** ఈహెచ్ఎస్ అమల్లో రాజీ లేదని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క - స్పష్టం చేశారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని వ్యాఖ్యానించారు. ఈహెచ్ఎస్‌పై (ఆదివారం) రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, డిపెండెంట్ల ఆరోగ్య భద్రతే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు మానవీయ కోణంలో పరిష్కరించామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆర్థిక, మానసిక ఇబ్బందులు లేకుండా ఉద్యోగులకు ఆరోగ్య భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ సంఘాలతో చర్చించి ఈహెచ్ఎస్ విధివిధానాలను రూపకల్పన చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం 354 ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఈహెచ్ఎస్ సేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. మరిన్ని ఆస్పత్రులను డీమ్డ్ ఎంప్యానెల్డ్ విధానంలో చేర్చామని చెప్పుకొచ్చారు.

## అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా
# హాజరుకావాలి



**హైదరాబాద్, సెప్టెంబర్ 6 :** అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దిశానిర్దేశం చేశారు. కేసీఆర్ అధ్యక్షతన (ఆదివారం) ఎర్రవల్లిలో ని ఫాంహౌస్‌లో బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడారు. శాసనసభలో, మండలిలో జరిగే ప్రతి చర్చలో పాల్గొనాలని ఆదేశించారు. ఎవ్వరు అసెంబ్లీ సమావేశాలను లైట్‌గా తీసుకోవద్దని మార్గ నిర్దేశం చేశారు.స్పీకర్ వైఖరిపై బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో చర్చించాలని కేసీఆర్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు పదిహేను నుంచి ఇరవై రోజులు నిర్వహించేలా బీఏసీ సమావేశంలో పట్టుబట్టాలని నేతలకు కేసీఆర్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు కోపంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పర్య టనలు చేస్తానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వందశాతం అధికారంలోకి వస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఇది సర్వభ్రష్ఠ ప్రభుత్వమని విమర్శించారు. కాంగ్రెస్ హామీలను చూసి ప్రజలు మోసపోయారని అన్నారు. ప్రజలకు అర్థమైందని చెప్పారు. నదీ జలాల వాటాల విషయంలో అవసరమైతే యుద్ధమేనని కేసీఆర్ స్పష్టం చేశారు.

## కుప్పకూలిన హాస్టల్ భవనం
# - ఒకరు మృతి



**ఢిల్లీ:** సత్య నికేతన్ ప్రాంతంలో బహుళ అంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. భవన శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు సహాయక చర్యలు చేపడతున్నారు. ఇప్పటివరకు ఇద్దరిని సురక్షితంగా రక్షించారు. ఈ ఘటన నేపథ్యంలోనే కేంద్ర హోంమంత్రి అమిత్? షా తన గోవా పర్యటనను రద్దు చేసుకున్నారు.ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట ముప్పై నిమిషాల సమయంలో భవనం ఒక్కసారిగా కుప్పకూలిందని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. ఈ భవనాన్ని విద్యార్థుల వసతి గృహంగా ఉపయోగిసున్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన సమయంలో భవఉరం సెలవు కావడంతో ఎక్కువ మంది విద్యార్థులు తమ గదుల్లోనే ఉన్నట్లు సమాచారం. సత్య నికేతన్ పరిసర ప్రాంతాల్లో అనేక కళాశాలలు ఉన్నాయి. దీంతో అక్కడ అనేక హాస్టళ్లు సహా నివాస సముదాయాలు ఉన్నాయి.

# త్వరలో తెలంగాణ ఆర్టీసీ హైదరాబాద్ మెట్రో రైల్ ఉమ్మడి పాస్
## మెట్రో రైల్లో సీఎస్ సంజయ్ జాజు ఆకస్మిక తనిఖీలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 6 :** త్వరలో తెలంగాణ ఆర్టీసీ- హైదరాబాద్ మెట్రో రైల్ ఉమ్మడి పాస్ ఏర్పాటు చేయడానికి రాష్ట్రం ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఈ క్రమంలోనే మెట్రో - ఆర్టీసీ ఉమ్మడి పాస్ జారీ చేయాలని అధికారులను ప్రభుత్వ సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. నెలవారీ, రోజువారీ పాస్‌లను జారీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే మెట్రో, ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి పాస్ జారీ చేయడానికి సాంకేతిక పరంగా సిద్ధంగా ఉన్నామని అధికారులు స్పష్టం చేశారు. ఉమ్మడి చార్జీలను త్వరితగతిన ఖరారు చేసి వెంటనే పాస్‌ల విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు.కాగా, మెట్రో రైల్లో సీఎస్ సంజయ్ జాజు (ఆదివారం) ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సాధారణ ప్రయాణికుడిగా మెట్రోలో సీఎస్ ప్రయాణించారు. బేగంపేట్ నుంచి ప్యారడైజ్ వరకు మెట్రోలో ప్రయాణం చేశారు. మెట్రో సేవలు, ప్రయాణికుల సౌకర్యాలపై పరిశీలించారు. ఆయా స్టేషన్లలో సౌకర్యాలు, నిర్వహణపై అధికారులతో ఆరా తీశారు. ప్రయాణికుల రద్దీ, రైళ్ల నిర్వహణపై సీఎస్ వరిశీలించారు. ప్రయాణికులకు అందుతున్న సేవల గురించి సీఎస్ ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. మెరుగైన, సురక్షిత ప్రజా రవాణాపై అధికారులతో చర్చించారు. మెట్రో సేవల నాణ్యతను నిరంతరం మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రజల అవసరాలు, సమస్యలు తెలుసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని సీఎస్ వివరించారు. సీఎస్ వెంట మెట్రో ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ ఎండీ అజిత్ రెడ్డి ఉన్నారు.

## 2029 నాటికి డ్రగ్స్ రహిత
# భారతదేశమే లక్ష్యం



**హైదరాబాద్ :** డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకరమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కేంద్రం స్పష్ట మైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని వెల్లడిం చారు. గోవా పర్యటనలో భాగంగా ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్‌తో అమిత్ షా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, నక్సలిజాన్ని దేశం నుంచి ఏ విధంగా నిర్మూలించామో, అదే రీతిలో మత్తుపదార్థాల ముప్పును కూడా పూర్తిగా తుడిచిపెడతామని ధీమా వ్యక్తం చేశారు."2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం. 2014 కంటే ముందు, నార్కోటిక్స్ (మాదక ద్రవ్యాల)పై పోరాటం చాలా వరకు చిన్న చిన్న విభాగాలుగు, ఒంటరిగానే సాగింది. అప్పట్లో ఏజెన్సీలు చిన్న చిన్న నిందితులను పట్టుకోవడంతోనే సరిపెట్టుకునేవి. కానీ మా ప్రభుత్వం ఈ పోరాటాన్ని జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకుంది" అని అమిత్ షా అన్నారు.

## ట్రాన్స్‌జెండర్ల బలవంతపు వసూళ్లపై
# స్పెషల్ డ్రైవ్‌కు డీజీపీ ఆదేశం



**హైదరాబాద్ :** కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరిం పులు, దోపిడీలను అరికట్టేందుకు రాష్ట్రవ్యా ప్తంగా మరోసారి ప్రత్యేక డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్) చేపట్టాలని అన్ని కమిషనరేట్ల సీపీలను ఆదేశించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్లు రూ. 50,000 డిమాండ్ చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డీజీపీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబర్ 4న చింతల్ ప్రాంతంలో ఓ కుటుంబం తమ నూతన గృహంలోకి ప్రవేశించేందుకు రాగా, కొందరు ట్రాన్స్‌జెండర్లు వారిని అడ్డుకున్నారు. ఇంట్లోకి వెళ్లాలంటే రూ. 50,000 ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అంత మొత్తం ఇచ్చుకోలేమని బాధితులు చెప్పినా వినకుండా అసభ్యంగా ప్రవర్తించి, శాపనార్థాలు పెట్టారని బాధితురాలు వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించడంతో, ఇలాంటి వసూళ్ల దందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు పోలీసులను కోరారు. ఈ ఘటనపై స్పందించిన డీజీపీ సీవీ ఆనంద్, ఇటీవల కాలంలో ఇలాంటి ఫిర్యాదులు తన దృష్టికి వస్తున్నాయని అంగీకరించారు. తాను హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి బెగ్గింగ్ రాకెట్లు, బలవంతపు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నియంత్రించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ అదే తరహా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.అదే సమయంలో, ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని డీజీపీ ప్రస్తావించారు. ప్రభుత్వ చొరవతో ఎందరో ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు పొంది ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మంచి పేరు తెచ్చుకుంటున్నారని ఆయన వివరించారు.

## డీజీపీని ఉద్దేశిస్తూ
# ఘాటు వ్యాఖ్యలు చేసిన కవిత



**హైదరాబాద్ :** తనపై సోషల్ మీడియాలో అను చిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్‌ను కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారంటూ తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను దూషిస్తే మూడేళ్ల జైలు శిక్ష పడే చట్టాలు ఉన్నప్పటికీ పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తోందని, సదరు కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోకపోతే అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరించారు.
బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత, "డీజీపీ గారికి ఇద్దరు కోడళ్లు ఉన్నారు. వారిపై ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా? నాలాంటి ప్రజాప్రతినిధికే రక్షణ లేకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఈ డీజీపీ బాధ్యతలు స్వీకరించాకే క్రైమ్ రేటు పెరిగిందని, గంజాయి విక్రయాలపై సిగ్గుచేటు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారుల కాళ్లు పట్టుకున్న రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మూడేళ్ల పాలనలో వారిని పూర్తిగా విస్మరించారని కవిత ధ్వజమెత్తారు. ఉద్యమకారుల్లో ఉన్న నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని, ఇక మిగిలింది ఆమరణ దీక్ష మాత్రమేనని స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యమకారుల సంక్షేమంపై స్పష్టమైన గడువుతో కూడిన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తప్పుడు లెక్కలు చూపిన కాంగ్రెస్, ఇప్పుడు బీసీల కోసం ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం




**హైదరాబాద్ :**తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం పది గంటలకు ఉభయసభలు మొదలవుతాయి. ఇప్పటికే సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసు యంత్రాంగంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేట్లు చర్యలు తీసుకుంది.రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం : ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు ఉన్నాయి . ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఉద్యోగుల సమస్యలు, సాగునీరు, రైతు సమస్యలు వంటి అంశాలను సభలో ప్రస్తావించేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం కూడా ప్రతిపక్షాల ప్రశ్నలకు దీటుగా సమాధానం ఇచ్చేందుకు చర్చకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, హామీల అమలు, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. దీంతో రేపటి నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం ఉందని అధికారం పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కొత్త బిల్లుల ఆమోదం : ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల తూదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉండే అవకాశం ఉంది.అధికారులకు ఆదేశాలు జారీ : అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు.సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి? ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.

# 50 లక్షలు ఇవ్వాలని నన్ను గన్‌తో బెదిరిస్తున్నారు'.. కాంగ్రెస్ నేతలపై యువనేత ఫిర్యాదు.




**కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 6 :** కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నేతలపై యువ నేత పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేపీహెచ్‌బీ కాలనీలో నివసించే కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి (మాజీ) గాలి బాలాజీ, బాలాజీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్, కాంగ్రెస్ నాయకులు నాగమల్లేశ్వర్‌రావులు లైసెన్స్‌డ్?? గన్‌తో తనను బెదిరించి రూ.50 లక్షలు డిమాండ్ చేస్తున్నారని అతడు పోలీసులను ఆశ్రయించాడు.కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్‌లో నివాసం ఉండే ముత్తిరెడ్డి ఫణీంద్ర అలియాస్ పీఆర్‌నాయుడు కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా పనిచేస్తున్నాడు ఫణీంద్ర. కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి (మాజీ) గాలి బాలాజీ, బాలాజీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్, కాంగ్రెస్ నాయకులు నాగమల్లేశ్వర్‌రావు, దుర్గాప్రసాద్, రాము, ఖధీర్.. తనను బెదిరిస్తున్నారని ఆదివారం పోలీసులకు ఫణీంద్ర ఫిర్యాదు చేశాడు.రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ మద్దతు) ఉందని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలతో పరిచయం ఉందని గాలి బాలాజీ స్థానికంగా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నాడన్నాని అతడు తెలిపాడు. కూకట్‌పల్లిలో సర్వే నెంబర్ 141లో భూమిని బాలజీ కబ్జా చేశారని, బిల్డర్ల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేశారని ఫణీంద్ర తన ఫిర్యాదులో పేంను బెదిరిస్తున్నారని ఆదివారం పోలీసులకు ఫణీంద్ర ఫిర్యాదు చేశాడు.రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ మద్దతు) ఉందని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలతో పరిచయం ఉందని గాలి బాలాజీ స్థానికంగా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పొన్నాడు. బాలాజీ బృందం చేస్తున్న చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు సహకరించడం లేదని తనపై అక్రమంగా కేసులు పెడుతూ.. బెదిరిపంపులకు పాల్పడుతున్నారని ఫణీంద్ర పోలీసులకు చెప్పాడు.

సెప్టెంబర్ 2వ తేదీన ఓ హోటల్‌లో గాలి బాలాజీకి చెందిన లైసెన్స్?డ్ గన్‌తో నాగమల్లేశ్వర్‌రావు, రాజేష్‌లు బెదిరింపులకు పాల్పడ్డరని, రూ. 50లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారని అతడు తెలిపాడు. బాలాజీ టీమ్ సభ్యులంతా పలుమార్లు సెల్‌ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై విచారణ జరిపి తనకు రక్షణ కల్పించాలని పోలీసులను ఫణీంద్ర కోరాడు. పైన పేర్కొన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్‌కు, పోలీస్ ఉన్నతాధికారులకు ఫోస్టు ద్వారా ఫిర్యాదు చేసినట్టు భాధితుడు ఫణీంద్ర తెలిపాడు. అయితే.. ఇప్పటి వరకు తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని కేపీహెచ్‌బీ కాలనీ సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.

# భారత్ గురు రత్న అవార్డుతో సర్వర్ అహ్మద్‌కు ఘన సన్మానం

- ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు
- వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేటకు గర్వకారణంగా నిలిచిన సర్వర్ అహ్మద్








**వెంకటాపూర్, ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 (పీపుల్స్ న్యూస్)** ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలందిస్తూ, విద్యార్థుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేటకు చెందిన మహమ్మద్ సర్వర్ అహ్మద్‌కు ప్రతిష్ఠాత్మక భారత్ గురు రత్న అవార్డు--2026 నేషనల్ అవార్డు లభించింది. సెప్టెంబర్ 6న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల పట్ల అపారమైన ప్రేమ, విద్యాబోధన పట్ల మక్కువ, వృత్తి పట్ల అంకితభావం, క్రమశిక్షణతో కూడిన నడవడిక ఆయనకు ఈ జాతీయ స్థాయి గుర్తింపును తీసుకొచ్చాయని స్థానికులు పేర్కొంటున్నారు.సర్వర్ అహ్మద్ తన తోటి ఉపాధ్యాయులు, మిత్రులతో స్నేహభావంతో మెలుగుతూ, ప్రతి ఒక్కరినీ మర్యాదపూర్వకంగా పలకరిస్తూ అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తిగా మంచి పేరు సంపాదించుకున్నారు. విద్యార్థుల పట్ల ప్రేమ, దయాగుణంతో పాటు వారి భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించడం ఆయన ప్రత్యేకతగా స్థానికులు గుర్తుచేస్తున్నారు.ఉపాధ్యాయుడిగా మాత్రమే కాకుండా ప్రధానోపాధ్యాయుడిగా కూడా పలు మండలాల్లో విధులు నిర్వహిస్తూ విద్యా రంగానికి విశేష సేవలందించారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, ఎంతో కష్టపడి పనిచేసి విద్యార్థులు, తల్లిదండ్రులు, సహచర ఉపాధ్యాయుల నుంచి అభిమానం పొందారు.ఈ నెల 28వ తేదీన ప్రధానోపాధ్యాయుడిగా తన బాధ్యతలను ముగించనున్న సర్వర్ అహ్మద్‌కు, సేవల చివరి దశలో జాతీయ స్థాయి అవార్డు దక్కడం విశేషమని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సర్వర్ అహ్మద్‌కు భారత్ గురు రత్న అవార్డు రావడం లక్ష్మీదేవిపేటతో పాటు వెంకటాపూర్ మండలానికే గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ వైపు.. యువత అడుగులు

- బీఆర్ఎస్ పార్టీలో చేరిన150 మంది యువకులు..
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర..







**భూపాలపల్లి జిల్లా ప్రనిధి సెప్టెంబర్ 06 (పీపుల్స్ న్యూస్)** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన సుమారు 150 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మనీష్ అధ్యక్షతన పెద్ద సంఖ్యలో యువత మాజీ ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా,వారికీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా జీవన్, రుచిత్,వేణు,కిరణ్, ఆకాశ్, సంపత్, సోహెల్, కారుణ్య, సంతోష్, శ్రీ చరణ్, సాయి కమల్, సాయి తేజ, శేషాంత్, ఆదిత్య, సాయి కిరణ్, రాజక్, శివ, వంశీ, మనోజ్, కార్తికేయ, సన్నీ, వివేక్, రాఖీ, సందీప్, విక్కీ, అనిల్ యారా, సాయి శివ, అనిల్, శ్రీకాంత్, అజయ్, చరణ్, సాయి, హరీష్, రాకేష్, బన్నీ, రేవంత్, సిద్ధు, సంజయ్, నిఖిల్, అన్వేష్, భారత్, సూర్య, జయంత్, హర్ష వర్ధన్, జంగంపెల్లి సాయి, సాయి చరణ్ (బ్యారెక్స్) తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ యువత భవిష్యత్‌తో పాటు భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకగా బిఆర్ఎస్ పార్టీ నిలుస్తోందని పేర్కొన్నారు.యువత పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం ప్రజల్లో,ముఖ్యంగా యువతలో బిఆర్ఎస్‌పై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,23వ వార్డు యువత పాల్గొన్నారు.

# బైరు మల్లయ్య గౌడ్ స్ఫూర్తితో కల్లు గీత హక్కుల కోసం పోరాడుతాం

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్
- బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా కార్యదర్శి
- జిల్లా కేంద్రం లో ఘనంగా బైరు మల్లయ్య గౌడ్ వర్ధంతి సభ







**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 (పీపుల్స్ న్యూస్)** స్వాతంత్ర సమరయోధులు. కల్లు గీత కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షులుబైరు మల్లయ్య గౌడ్ స్ఫూర్తితో కల్లు గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు. జిల్లా కేంద్రం లోని గట్టమ్మ గుడి ఆవరణలో దొమ్మటి సదయ్య గౌడ్ అధ్యక్ష తన బైరు మల్లయ్య గౌడ్ 6 వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు అయిన రవిగౌడ్. శ్రీనివాస్ గౌడ్ లు హాజరు అయి మాట్లాడు తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాలొన్న యోధుడు. నిజాం పాలనలో పీడిత ప్రజల హక్కుల కోసం బైరు మల్లయ్య గౌడ్ పోరాటం జరిగిందని అన్నారు. ఆయన జీవితం ప్రజా పోరాటాలకు సామాజిక న్యాయానికి అంకితమైందని ఆయన వర్ధంతి సభలో నాయకులు గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండు పర్యాయాలు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పని చేయడం జరిగిందని అన్నారు. ఆయన స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేయడమే ఆయనకు నిజమైన నివాళులని అన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్

జిల్లా ఉపాధ్యక్షులు పులి రమేష్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు మునిగాల సురేష్ గౌడ్ రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ చిక్క అశోక్ గౌడ్. వత్సవాయి సారయ్య గౌడ్ కూనూరు సాగర్ గౌడ్ గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్ దొమ్మటి సదయ్య గౌడ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పట్టా లింకులు, యాప్‌ల పేరుతో రైతు రెక్కలు విరవొద్దు

●ఎరువుల పంపిణీలో సాంకేతిక ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలి
●రైతును రాజు చేయడం అంటే యాప్‌ల చుట్టూ తిప్పడమా?
●ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో పట్టాలు లేని రైతుల పరిస్థితి ఏమిటి?
● పెరిగిన పెట్టుబడులు, పురుగుమందుల ధరలు




**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06(పీపుల్స్ న్యూస్)**
దిగుబడికి దక్కని గిట్టుబాటు ధరఅప్పుల ఊబిలో కూరుకుపోయి రైతుల ఆత్మహత్యలు శవాల మీద పేలాలు ఏరుకుంటున్న రాజకీయ నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి: ఏజెన్సీ నేతకాని కుల హక్కుల పోరాట సంఘం డిమాండ్"దేశానికి వెన్నుముక రైతు.. రైతే రాజు.. రైతు లేనిదే అన్నం లేదు" అని సభల్లో, వేదికలపై గొప్పగా ఉపన్యాసాలు దంచే కేంద్ర ప్రభుత్వాల రాజకీయ నాయకులు, ఆచరణలో మాత్రం రైతులకు ఉరితాళ్లు బిగిస్తున్నారు. నిత్యావసరం అయిన ఎరువుల పంపిణీకి పట్టాదారు పాస్‌బుక్కులు, మొబైల్ యాప్‌లు, ఆధార్ లింకింగ్‌లు ముడిపెట్టి సామాన్య రైతులను తీవ్ర కష్టాల పాలు చేయడం దారుణమైన చర్య అని తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక కార్యకర్త, ఏజెన్సీ నేతకాని కుల హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జాడి ఈశ్వర్ నేతకాని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఆయన ఒక విస్తృత పత్రికా ప్రకటన విడుదల చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శనాస్త్రాలు సంధించారు:
1. డిజిటల్ లంకెలు – సామాన్య రైతులకు సంకెళ్లు:
చదువురాని, స్మార్ట్‌ఫోన్ వాడకం తెలియని సామాన్య రైతులకు 'యాప్‌ల' ద్వారా ఎరువుల పంపిణీ పేరిట కొత్త తలనొప్పులు తెచ్చిపెట్టారు. చేనులో చెమటోడ్చి పనిచేసే రైతును రోజంతా సొసైటీల ముందు, ఎరువుల దుకాణాల ముందు క్యూలో నిలబెట్టి, సర్వర్లు పనిచేయలేదనో, ఓటీపీలు రాలేదనో తిప్పి పంపడం ఎంతవరకు న్యాయం అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ?
2. పట్టాలు లేని ఏజెన్సీ ప్రాంత రైతుకు, కౌలు రైతుల పరిస్థితి ఏమిటి?
ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా హక్కు పత్రాలు (పట్టాలు) లేకుండా భూములను సాగు చేసుకుంటున్న నేతకాని, దళితగిరిజన, నిరుపేద రైతులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కౌలు రైతుల పరిస్థితి ఏంటి? భూమి పట్టా ఉంటేనే ఎరువులు ఇస్తామంటే.. ఆ భూమినే నమ్ముకుని బతుకుతున్న పట్టాలేని పేద రైతులు వ్యవసాయం మానెయ్యాలా? వారు అన్నం తినడం మానేసి ఆకలితో అలమటించాలా కేంద్ర ప్రభుత్వ పెద్దలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.?
3. విపరీతంగా పెరిగిన సాగు వ్యయం – భరించలేని పెట్టుబడి భారం:నేడు వ్యవసాయం చేయడం అంటే ఒక జూదంలా మారింది. డీజిల్ ధరలు, దుక్కి దున్నే ట్రాక్టర్ల ఛార్జీలు, విత్తనాల ధరలు, కూలీల రేట్లు ఆకాశాన్ని అంటాయి. దానికితోడు ఎరువులు, పురుగుమందుల కంపెనీలు ధరలను విపరీతంగా పెంచి రైతుల రక్తాన్ని పిండుకుంటున్నాయి. ఎకరానికి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండిస్తే, తీరా మార్కెట్‌కు తీసుకెళ్లేసరికి దళారులు, వ్యాపారులు కుమ్మక్కై మద్దతు ధర లేకుండా చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తుంది అని మండిపడ్డారు 4. అప్పుల ఊబిలో రైతు – పెరుగుతున్న ఆత్మహత్యల నిశ్శబ్దం: ఒకవైపు ఆకాశాన్నంటిన పెట్టుబడి ఖర్చులు, మరోవైపు మార్కెట్‌లో దిగుబడికి దక్కని చవక ధరలు.. ఈ రెండింటి మధ్య నలిగిపోతున్న రైతు చివరకు ప్రైవేట్ వ్యాపారులు, వడ్డీ వ్యాపారుల దగ్గర రెట్టింపు వడ్డీలకు అప్పులు తెచ్చి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. కష్టపడి పండించిన పంట అమ్మినా తెచ్చిన అప్పులు తీరక, కుటుంబ పోషణ భారమై, పరువు కాపాడుకోలేక చివరికి పురుగుల మందు తాగి కన్నుమూస్తున్నాడు. రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమవుతున్నా ఏలికలకు, రాజకీయ నాయకులకు కనికరం కలగకపోవడం శోచనీయం అని రైతులను పట్టించుకొని దౌర్భాగ్య ప్రభుత్వాలపై అసహనం వ్యక్తం చేశారు.
5. "రైతు లేకపోతే దేశానికే అన్నం లేదు": రాజకీయ నాయకులు కేవలం ఓట్ల కోసమే రైతు ప్రేమను నటిస్తున్నారు. ఓట్ల సమయానికి పథకాల పేరుతో మభ్యపెడుతూ, తీరా అధికారంలోకి వచ్చాక ఎరువులను సరిగ్గా అందుబాటులో ఉంచకుండా, విధానాల పేరుతో కృత్రిమ కొరత సృష్టించి రైతులకు సాగు నీళ్లు, విత్తనాలు, ఎరువులు , డీజిల్ , పెట్రోల్ అందకుండా చేయడం అంటే దేశ ఆహార భద్రతను దెబ్బతీయడమే అని అన్నారు.
మా తక్షణ డిమాండ్లు:సాంకేతిక ఆంక్షల రద్దు ఎరువుల విక్రయాలకు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ ఓటీపీలు, సంక్లిష్టమైన యాప్‌ల నిబంధనలను వెంటనే రద్దు చేయాలిపట్టాలు లేని రైతులకు రక్షణ ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయ సాగుదారులు, నిరుపేద నేతకాని దళిత గిరిజన రైతులు కౌలు రైతులకు ఆధార్ లేదా గుర్తింపు కార్డుల ప్రాతిపదికన ఎరువులు పంపిణీ చేయాలి
ఎరువులు, పురుగుమందుల ధరల నియంత్రణ విపరీతంగా పెరిగిన పురుగుమందులు, ఎరువుల ధరలపై సబ్సిడీ పెంచి, రైతులకు అందుబాటులో ఉంచాలిగిట్టుబాటు ధర స్వామినాథన్ కమిషన్ అమలు రైతు పండించిన ప్రతి పంటకూ మద్దతు ధర కల్పిస్తూ చట్టబద్ధమైన గ్యారెంటీ ఇవ్వాలి
ఆత్మహత్యల నివారణ నష్టపరిహారం అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలి మరియు రుణమాఫీ సక్రమంగా వర్తింపజేసి రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేయాలి.పంట పండించే ప్రతి రైతుకూ సులభంగా ఎరువులు, సాగు సామాగ్రి అందడం వారి ప్రాథమిక హక్కు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు నిద్రమత్తు వదిలి స్పందించకపోతే, ఏజెన్సీ నేతకాని కుల హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి భారీ ఉద్యమాలకు సిద్ధం అవుతామని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు.

# రాజేశ్వరి జ్ఞాపకార్థం.. గిరిజన మహిళలకు చీరల పంపిణీ



**రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి చేయూత అందించాలనే ఉద్దేశంతో కత్తెరమల్ల రాజేశ్వరి జ్ఞాపకార్థం గిరిజన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. రామగుండం ఎన్టీపీసీ 1వ డివిజన్ పరిధిలోని పీకే రామయ్య కాలనీలో ఆదివారం కత్తెరమల్ల రాజేశ్వరి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ట్రస్ట్ చైర్మన్ రాజా లింగం చేతుల మీదుగా 70 మంది గిరిజన మహిళలకు చీరలను అందజేశారు. రాజేశ్వరి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆమె ఆశయాలను కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త వొళ్ళళ్ళ విశ్వనాథం, ఉప్పులేటి కుమార్ పాల్గొన్నారు.

# యువకుడిపై హెల్మెట్‌తో దాడి

## - దుండిగల్‌లో గుర్తుతెలియని వ్యక్తుల దుశ్చర్య

**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
గండి మైసమ్మ సిగ్నల్ దాటిన అనంతరం ఆల్కలి మెటల్స్ సమీపంలో ఓ యువకుడిపై గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు హెల్మెట్‌తో దాడి చేసిన ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. ఆర్‌కే ఎంటర్‌ప్రైజెస్‌లో పనిచేస్తున్న యువరాజ్ (25) మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, మరో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అతడిని వెంబడించారు. ఆల్కలి మెటల్స్ సమీపంలో యువరాజ్‌పై హెల్మెట్‌తో దాడి చేసి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాడికి గల కారణాలు, నిందితుల వివరాలను పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా సేకరిస్తున్నట్లు సమాచారం.

# మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ చేతుల మీదుగా హైదరాబాదులో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న అపరమేధావి డా. దివ్యమూర్తి

**ఖమ్మం/సెప్టెంబర్06/(పీపుల్స్ న్యూస్)**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డా. దివ్యమూర్తికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. తెలంగాణ టీచర్స్ ఒ లెక్చరర్స్ ఫోరం వారు ఈ అవార్డును దివ్యమూర్తికి టీచర్స్ డే సందర్భంగా హైదరాబా దులో ని బాగ్లింగంపల్లి గల సుందర విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమరయ్య హాల్లో అందజేయడం జరిగింది.ఈ అవార్డును దివ్యమూర్తి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. తదనంతరం దివ్యమూర్తిని ఈటెల రాజేందర్ మరియు ఇతర ప్రముఖులు శాలువాతో సన్మానించడం చేయడం జరిగింది. దివ్యమూర్తి ఎన్నో చోట్ల తన స్పీచ్ లతో విద్యార్థులను చైతన్యం చేస్తున్న విధానాన్ని బట్టి ఈ అవార్డు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ టీచర్స్ ఒ లెక్చరర్స్ ఫోరం వారు తెలియజేశారు. ఈ సందర్భంగా దివ్యమూర్తి



మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడం మరియు సన్మానం జరగడం సంతోషంగా ఉందని ఇప్పటివరకు తనకు 80 అవార్డులు వచ్చాయని 144 వేదికల మీద సన్మానాలు జరిగాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారామ్ నాయక్, మాసం




రత్నాకర్ పటేల్, దుర్గా భవాని, తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావు, పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

## -రెండు రోజుల ప్రత్యేక తనిఖీల్లో 341 మందిపై కేసులు
## 282 మంది ద్విచక్ర వాహనదారులు.. 300కు పైగా BACÔ 9 మంది పట్టుబాటు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రహదారి భద్రతకు ముప్పుగా మారుతున్న వారిపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. సెప్టెంబర్ 4, 5 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 341 మంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.పట్టుబడిన వారిలో 282 మంది ద్విచక్ర వాహనదారులు, 27 మంది ఆటో డ్రైవర్లు, 32 మంది కార్లు తదితర నాలుగు చక్రాల వాహనాల డ్రైవర్లు ఉన్నారు.

**ఆల్కహాల్ మోతాదులోనూ భారీగా..**
పట్టుబడిన వాహనదారులకు నిర్వహించిన పరీక్షల్లో రక్తంలో ఆల్కహాల్ మోతాదు ఆధారంగా కేసులు నమోదు చేశారు. 51--100 ఎమ్జీ/100ఎమ్ఎల్ పరిధిలో అత్యధికంగా 148 కేసులు నమోదయ్యాయి. 30--50 ఎమ్జీ పరిధిలో 69, 101--150 ఎమ్జీ పరిధిలో 66, 151--200 ఎమ్జీ పరిధిలో 23, 201--250 ఎమ్జీ పరిధిలో 15, 251--300 ఎమ్జీ పరిధిలో 11 కేసులు నమోదయ్యాయి. 300 ఎమ్జీ/100ఎమ్ఎల్ కంటే ఎక్కువ ఆల్కహాల్ ఉన్న 9 మంది కూడా పట్టుబడ్డారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై జీరో టాలరెన్స్ విధానంతో చర్యలు కొనసాగుతాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# రౌడీషీటర్‌ను పక్కా స్కెచ్‌తో హతమార్చారు

●పాత కక్షలు.. గంజాయి వివాదాలే కారణం
●మైలార్‌దేవ్‌పల్లి హత్య కేసులో ముగ్గురి అరెస్ట్
●హత్యకు ఉపయోగించిన కత్తులు, మొబైల్ ఫోన్లు స్వాధీనం



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
పాత కక్షలు, గంజాయి విక్రయాలకు సంబంధించిన వివాదాలు చివరకు ఓ రౌడీషీటర్ హత్యకు దారితీశాయి. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ మహమ్మద్ ఖాజీ సోహైల్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. హత్యకు పక్కా ప్రణాళిక రచించి అమలు చేసిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 1 రాత్రి ప్రధాన నిందితుడు సయ్యద్ అర్షద్ అలియాస్ అల్తమష్ చాకు అలియాస్ బడా ముజ్రిమ్, అతని సహచరులు మహమ్మద్ అబ్దుల్ రహీమ్, మహమ్మద్ ఇషాక్‌లు సోహైల్‌తో కలిసి మద్యం సేవించారు. అనంతరం పథకం ప్రకారం అబ్దుల్ రహీమ్, ఇషాక్‌లు సోహైల్‌ను ద్విచక్ర వాహనంపై పల్లె చెరువు వైపు తీసుకెళ్లారు. అబ్దుల్ కరీమ్ ట్రేడర్స్ సమీపంలో కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం నిందితులు వినాయక్‌నగర్ కల్లు కాంపౌండ్ సమీపంలోని చెత్తకుప్ప వద్ద హత్యకు ఉపయోగించిన కత్తులు, నేర సమయంలో ధరించిన దుస్తులను తగలబెట్టి ఆధారాలను మాయం చేసేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు.

**ఆధారాలతో పట్టుబడ్డ నిందితులు**
సోహైల్ హత్యపై అతని తండ్రి మహమ్మద్ ఖాజా మియా ఇచ్చిన ఫిర్యా దు మేరకు సెప్టెంబర్ 2న మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు అనుమానితుల కదలికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.విచారణలో వెల్లడైన వివరాల ఆధారంగా రెండు పిడి లేని కత్తులు, మరో కత్తి, నిందితుల మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**ప్రధాన నిందితుడిపై 13 కేసులు**
ప్రధాన నిందితుడు సయ్యద్ అర్షద్‌పై గతంలోనే 13 కేసులు, మహమ్మద్ అబ్దుల్ రహీమ్‌పై 2 కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. రౌడీషీటర్‌గా ఉన్న సోహైల్‌తో నిందితులకు గతంలో వివాదాలు ఉన్నాయని, గంజాయి విక్రయాలకు సంబంధించిన గొడవలు కూడా హత్యకు కారణమైనట్లు దర్యాప్తులో తేలింది.రాజేంద్రనగర్ డీసీపీ, చంద్రాయణగుట్ట ఏసీపీ మార్గదర్శకత్వంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసును దర్యాప్తు చేసి సెప్టెంబర్ 6న మధ్యాహ్నం 3 గంటల సమయంలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

**హైదరాబాద్ :**మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో తరచూ ప్రయాణించే నగరవాసులకు గుడ్‌న్యూస్. మెట్రో--ఆర్టీసీ ఉమ్మడి పాస్ విధానాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. నెలవారీతో పాటు రోజువారీ పాస్‌లు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.హైదరాబాద్ బేగంపేట్‌లోని మెట్రో రైల్ భవన్‌లో హెచ్‌ఎంఆర్‌ఎల్, టీజీఎస్‌ఆర్టీసీ, విద్యుత్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ శాఖల అధికారులతో సీఎస్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్రో--ఆర్టీసీ ఉమ్మడి పాస్ అమలుపై ప్రధానంగా చర్చించారు. మెట్రో, ఆర్టీసీ అధికారులు ఇప్పటికే ఉమ్మడి పాస్ జారీకి సాంకేతికంగా సిద్ధంగా ఉన్నామని సీఎస్‌కు వివరించారు. ఎల్‌అండ్‌టీ హైదరాబాద్ మెట్రో రైల్, ఆర్టీసీ అధికారులు ఏ రోజైనా విధానాన్ని అమలు చేసేలా ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఉమ్మడి చార్జీలను త్వరితగతిన ఖరారు చేసి, పాస్ విధానాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని సీఎస్ ఆదేశించారు.పాతబస్తీ మెట్రోపై స్పీడ్ పెంచండి!మరోవైపు హైదరాబాద్ పాత బస్తీలో ప్రతిపాదిత 7.5 కిలోమీటర్ల మెట్రో కారిడార్ పనులపైనా సీఎస్ ఆరా తీశారు. రోడ్డు విస్తరణ పనుల తాజా పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జనరల్ కన్సల్టెన్సీ నియామకానికి సంబంధించిన టెండర్ ప్రక్రియపై అధికారులు వివరాలు వెల్లడించారు. మెట్రో కారిడార్ విస్తరణ పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా మెట్రో పనులు ప్రారంభించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు.బేగంపేట్ నుంచి పారడైజ్‌కు సీఎస్ మెట్రో జర్నీసమావేశం అనంతరం సీఎస్ రైల్‌లో ప్రయాణిస్తూ స్టేషన్లలోని వాణిజ్య సముదాయాలు, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. స్టేషన్లలో అందుబాటులో ఉన్న వాణిజ్య స్థలాలను మరింత సమర్థంగా అభివృద్ధి చేయాలని, పార్కింగ్ సదుపాయాలను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. అలాగే ఎన్‌హెచ్-44పై హెచ్‌ఎండీఏ నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్లను కూడా సీఎస్ పరిశీలించారు.

# లక్ష్మీదేవి పేటలో మెగా వైద్య శిబిరం

### -170 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు ,మందుల పంపిణీ







**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 (పీపుల్స్ న్యూస్)**
శ్రీ వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ క్లినిక్ హన్మకొండ వారిచే ఆదివారం మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ,ఉపసర్పంచ్ కొండ తిరుపతి ప్రారంభించగా డాక్టర్ శివాని రెడ్డి ఎంబిబిఎస్ డిఎన్ బీ జనరల్ మెడిసిన్ ఆధ్వర్యంలో 170 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు రంగిశెట్టి శివకుమార్, లడే మధుకర్ మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి వ్యాధుల అప్రమత్తత, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం వైద్య సిబ్బంది సర్పంచ్, ఉప సర్పంచ్ లు వైద్య బృందాన్ని సన్మానించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సత్య వర్ధన్, శ్రవణ్ ,సాయి ,దిలీప్, అఖిల ,రవళి గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన అమెరికా దేశస్థుడు










**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 (పీపుల్స్ న్యూస్)**
మండలంలోని పాలంపేట గ్రామంలోని యూనెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంను అమెరికా దేశస్థుడు జాన్ చెర్మక్ సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ చరిత్ర,శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి వివరించారు.. వారి వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ టూరిస్ట్ పోలిసులు దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# మన్నెగూడలో కోడిపందేల స్థావరంపై దాడి

### 22 మంది అరెస్ట్.. రూ.35 లక్షల విలువైన సొత్తు స్వాధీనం







**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
ఆర్‌టీఓ కార్యాలయం వెనుక కోడిపందేలు, పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై కమిషనర్ టాస్క్‌ఫోర్స్ శంషాబాద్ జోన్, ఆదిబట్ల పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. ఈ దాడిలో 22 మందిని అదుపులోకి తీసుకున్నారు.
వారి నుంచి రూ.3,60,510 నగదు, 31 పందెం కోళ్లు, 146 కోడికత్తులు, 20 సెల్‌ఫోన్లు, స్కోర్ నోట్‌బుక్, మూడు కార్లు, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.35 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.కోడిపందేల నిర్వాహకుడితో పాటు భూ యజమాని పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. పట్టుబడిన వారిని, స్వాధీనం చేసుకున్న సామగ్రిని తదుపరి విచారణ కోసం ఆదిబట్ల పోలీసులకు అప్పగించారు. ప్రజలు జూదం, కోడిపందేలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ డ్రైవ్

### - 329 మందిపై కేసులు.. 213 కేసులకు కోర్టుల్లో పరిష్కారం

**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 329 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిలో 270 మంది ద్విచక్ర వాహనదారులు, 18 మంది ఆటో డ్రైవర్లు, 41 మంది కార్ల డ్రైవర్లు ఉన్నారు.బీఏసీ పరీక్షల్లో 184 మందికి 36--200 ఎంజీ, 98 మందికి 201--300 ఎంజీ, 47 మందికి 301--550 ఎంజీ ఆల్కహాల్ ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపరచనున్నట్లు ట్రాఫిక్-ూణజూ అడ్మిన్ జి.నరేందర్ తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని, ప్రమాదాలకు కారణమైతే దీటూ సెక్షన్ 105 కింద కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గత వారం 213 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించగా.. 197 మందికి జరిమానా, 15 మందికి జరిమానాతో పాటు జైలు శిక్ష, ఒకరికి జరిమానాతో పాటు సోషల్ సర్వీస్ విధించినట్లు అధికారులు వెల్లడించారు.





## వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించేలా - స్నాప్ ఫ్లడ్ యాప్‌ను రూపొందించిన విద్యార్థులు



వర్షాకాలం మొదలైందంటే భారీ వర్షాలతో సిటీ రోడ్లన్నీ నీటితో నిండిపోతుంటాయి. దీంతో సాధారణ రోజుల్లోనే ట్రాఫిక్‌తో ఇబ్బంది పడే నగరవాసులు వరద నీటితో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ క్రమంలోనే ఏ రోడ్డులో నీరు నిలిచింది? ఏ ప్రాంతానికి వెళ్లాలి? ఎక్కడికి వెళ్లకూడదో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతుంటారు. ఈ సమస్యకు పరిష్కారం చూపారు ఐఐటీ హైదరాబాద్ పరిశోధకులు. నగరాల్లో వరదలను రియల్‌టైమ్‌లో పసిగట్టేందుకు స్నాప్ ఫ్లడ్ అనే యాప్ రూపొందించారు. మరి ఈ యాప్ ప్రత్యేకతలేంటో ఇప్పుడు చూద్దాం.ప్రస్తుతం నగరాల్లో భారీ వర్షాలు కురిసినప్పుడు నీరు నిలిచిపోవడం, వరదలు ముంచెత్తడం సర్వసాధారణమైపోయింది. ఈ సమస్యను ఎప్పటికప్పుడు గుర్తించి, దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐటీహెచ్?) సివిల్ ఇంజినీరింగ్ విభాగం పరిశోధకులు నినూత్న ప్రయోగం చేశారు. అర్బన్ ఫ్లడ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను రూపొందించారు.స్నాప్‌ఫ్లడ్ యాప్ : సాధారణంగా భారీ వర్షాలు కురిసినప్పుడు చిన్నపాటి వరద, సాధారణ నీటి నిల్వ, తీవ్ర నీటి నిల్వ ఇలా అన్నింటినీ వరదగానే పరిగణిస్తాం. కానీ వాస్తవంగా ఏం జరుగుతోందో ప్రజలు అర్థం చేసుకునేలా ఒక వ్యవస్థను అభివృద్ధి చేయాలని భావించారు ఐఐటీహెచ్ పరిశోధకులు. అందులో భాగంగా స్నాప్‌ఫ్లడ్ అనే యాప్ రూపొందించారు. ఇది ఐఓఎస్, ఆండ్రాయిడ్ ఫోన్లలో పనిచేస్తుంది. భారీ వర్షాల సమయంలో ప్రజలు ఏ రోడ్లు, ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలో తెలుసుకునేందుకు ఈ యాప్ సురక్షితమైన మార్గదర్శిగా ఉపయోగపడుతుంది.వరద పరిస్థితులను ఫొటోలతో సహా అప్‌డేట్ : హైదరాబాద్ లాంటి పెద్ద నగరాల్లో ప్రతి వీధిలోనూ సెన్సర్లు ఏర్పాటు చేయడం సాధ్యం కాదు. దీంతో ప్రతి ప్రాంతంలోని ప్రజలను భాగస్వాములుగా చేస్తూ తమ ప్రాంతంలోని వరద పరిస్థితులను ఫొటోలతో సహా అప్‌డేట్ చేసేలా ఈ వ్యవస్థను రూపొందించారు. దీనిద్వారా రియల్ టైమ్‌లో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించవచ్చని చెబుతున్నారు. ఈ యాప్‌లో ప్రజలు తమ ప్రాంతంలోని పరిస్థితిని వరదలు లేవు, నీరు నిలిచింది, స్వల్ప స్థాయి. మధ్యస్థ స్థాయి వరద. తీవ్ర స్థాయి వరద వంటి వివిధ కేటగిరీల కింద నమోదు చేయవచ్చని వివరిస్తున్నారీ విద్యార్థి.

"వరదలకు సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి మేం ఏం చేయగలమని ఆలోచించాం. వరద ఎంత తీవ్రంగా ఉంది.? ఏ ఏ ప్రాంతాల్లో వస్తుందనే సమాచారం సేకరించడమే మనం తీసుకోవాల్సిన మొదటి చర్య. వరద ప్రభావిత ప్రాంత ప్రజలు తమ వద్ద ఉన్న ఫొటోలను పంపడం ద్వారా అక్కడ ఎంత మేరకు వరద ఉందో తెలుసుకునేలా ఒక ఆపరేషనల్ సిస్టమ్‌ని తయారు చేస్తే ఎలా ఉంటుందని ఆలోచించాం. ప్రజలకు సులభంగా అర్థమయ్యే ఒక ఇంటర్‌ఫేస్‌ను రూపొందించాం. దీనిద్వారా 2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైతే వరద నీరు మోకాళ్ల లోతు వరకు పెరుగుతుందా లేదా నడుము లోతు వరకు వస్తుందా అనేది అర్థం చేసుకోవచ్చు. దీని బట్టి ప్రజలు బయటకు వెళ్లాలా వద్దా అనే నిర్ణయం తీసుకోగలుగుతారు అలాగే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లేందుకు ఏ మార్గాన్ని ఎంచుకోవాలో కూడా ఆలోచించుకోవచ్చు. తీవ్రమైన వరద వచ్చినప్పుడు, సాధారణంగా ప్రజలు బయటకు వెళ్లడానికి ఇష్టపడరు. వెళ్లాల్సి వచ్చినా.. వేరే మార్గం ఎంచుకుంటారు. ఈ విధానం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్న వారందరికీ ఈ సమాచారం ఎప్పటికప్పుడు అందుతుంది"అద్భుతంగా పని చేస్తుంది : నీటి లోతు, వర్షపాతం వంటి అంశాలతో పాటు గతంలో ఆ ప్రాంతంలో ఎలాంటి వరద పరిస్థితులు ఏర్పడ్డాయనే చారిత్రక సమాచారాన్ని కూడా ఈ యాప్ అందిస్తుంది. ఈ డేటా ఆధారంగా నగర ప్రణాళికాకర్తలు, అధికారులు భవిష్యత్తులో మెరుగైన మౌలిక వసతులు, పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థలను రూపొందించుకోవడానికి ఇది ఎంతగానో సహాయపడుతుంది. పెద్ద నగరాలతో పాటు, తగిన వనరులు లేని ఇతర ప్రాంతాల్లోనూ ఈ మోడల్ అద్భుతంగా పని చేస్తుందని చెబుతున్నారీ విద్యార్థి.

ప్రజలు ఇచ్చే సమాచారాన్ని శాస్త్రీయంగా విశ్లేషించి సమన్వయం చేయడం ద్వారా వరదలు ఎందుకు సంభవిస్తున్నాయి? ఏ ప్రాంతాలకు ఎలా వ్యాపిస్తున్నాయి? వాటి తీవ్రత ఎంత వంటి అంశాలతో పాటు భారీ వర్షాలు కురిసే సమయంలో ఏ రోడ్లు, ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలో ప్రజలు తెలుసుకునేందుకు కూడా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని అంటున్నాడీ విద్యార్థి."స్నాప్ ఫ్లడ్ యాప్ ద్వారా వరద సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నాం. హైదరాబాద్‌లో ఇది చాలా పెద్ద సమస్య. వరదలు వచ్చినప్పుడు ఏ దారిలో వెళ్లాలో ప్రజలకు తెలియదు. రహదారిపై నీరు నిలిచినప్పుడు దాన్ని దాటుకుంటూ వెళ్లడం చాలా కష్టమైన పని, అందుకే ఈ ఆలోచన చేశాం. ఎవరైనా ఒక ప్రదేశానికి సంబంధించిన వరద ఫొటో, వీడియోను అప్‌లోడ్ చేసినప్పుడు, ఆ ప్రాంతంలోని వరద వివరాలు మాకు అందుతాయి. వెంటనే ఆ డేటా ఆధారంగా మ్యాప్‌లను చూపిస్తూ సమీపంలోని వినియోగదారులందరికీ హెచ్చరికలు పంపుతాం. మ్యాప్‌లో.. ట్రాఫిక్ ఎక్కడ ఎక్కువగా ఉందో చూపే ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. కానీ మా యాప్‌లో, వరద తీవ్రత ఎక్కడ ఎక్కువగా ఉందో తెలిపే ఫ్లడ్ హాట్‌స్పాట్‌లను మ్యాప్‌లో చూపిస్తాం. ఇది మా అప్లికేషన్‌లోని గొప్ప ఫీచర్లలో ఒకటి. స్నాప్‌ఫ్లడ్‌తో సురక్షితంగా ఉండండి. స్నాప్ చేయండి, అప్‌లోడ్ చేయండి, భాగస్వాములు అవ్వండి"ఫ్లడ్ మోడల్ ఎంతో కీలకంగా మారుతుంది : హైదరాబాద్ వంటి నగరాల్లో పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలు కూడా వర్షాల సమయంలో సమాచారాన్ని పంచుకుంటున్నాయి. కానీ నీటి మట్టాలు వేగంగా పెరగడం వల్ల ఒక నిర్దిష్ట ప్రాంతంలో చాలా తక్కువ సమయంలోనే ప్రమాదకర పరిస్థితి ఏర్పడే సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో తమ ఫ్లడ్ మోడల్ ఎంతో కీలకంగా మారుతుందని, అందుకు తగ్గట్టుగానే వివిధ నగరాల్లోనూ పనిచేసే విధంగా ఈ మోడల్‌ను అభివృద్ధి చేశామని చెబుతున్నారు పీహెచ్‌డీ స్కాలర్ సాయిప్రియ.శక్తివంతమైన సాధనంగా మారనుంది : ప్రజల భాగస్వామ్యంతో నడిచే ఈ వినూత్న వ్యవస్థ భవిష్యత్తులో దేశంలోని నగరాలకే కాకుండా ప్రపంచంలోని ఇతర నగరాల్లోనూ వరద ముప్పును ఎదుర్కొనేందుకు ఒక శక్తివంతమైన సాధనంగా మారనుందని చెబుతున్నారీ పరిశోధకులు.

ప్రజలు ఇచ్చే సమాచారాన్ని శాస్త్రీయంగా విశ్లేషించి సమన్వయం చేయడం ద్వారా వరదలు ఎందుకు సంభవిస్తున్నాయి? ఏ ప్రాంతాలకు ఎలా వ్యాపిస్తున్నాయి? వాటి తీవ్రత ఎంత వంటి అంశాలతో పాటు భారీ వర్షాలు కురిసే సమయంలో ఏ రోడ్లు, ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలో ప్రజలు తెలుసుకునేందుకు కూడా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని అంటున్నాడీ విద్యార్థి."స్నాప్ ఫ్లడ్ యాప్ ద్వారా వరద సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నాం. హైదరాబాద్‌లో ఇది చాలా పెద్ద సమస్య. వరదలు వచ్చినప్పుడు ఏ దారిలో వెళ్లాలో ప్రజలకు తెలియదు. రహదారిపై నీరు నిలిచినప్పుడు దాన్ని దాటుకుంటూ వెళ్లడం చాలా కష్టమైన పని, అందుకే ఈ ఆలోచన చేశాం. ఎవరైనా ఒక ప్రదేశానికి సంబంధించిన వరద ఫొటో, వీడియోను అప్‌లోడ్ చేసినప్పుడు, ఆ ప్రాంతంలోని వరద వివరాలు మాకు అందుతాయి. వెంటనే ఆ డేటా ఆధారంగా మ్యాప్‌లను చూపిస్తూ సమీపంలోని వినియోగదారులందరికీ హెచ్చరికలు పంపుతాం. మ్యాప్‌లో.. ట్రాఫిక్ ఎక్కడ ఎక్కువగా ఉందో చూపే ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. కానీ మా యాప్‌లో, వరద తీవ్రత ఎక్కడ ఎక్కువగా ఉందో తెలిపే ఫ్లడ్ హాట్‌స్పాట్‌లను మ్యాప్‌లో చూపిస్తాం. ఇది మా అప్లికేషన్‌లోని గొప్ప ఫీచర్లలో ఒకటి. స్నాప్‌ఫ్లడ్‌తో సురక్షితంగా ఉండండి. స్నాప్ చేయండి, అప్‌లోడ్ చేయండి, భాగస్వాములు అవ్వండి"ఫ్లడ్ మోడల్ ఎంతో కీలకంగా మారుతుంది : హైదరాబాద్ వంటి నగరాల్లో పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలు కూడా వర్షాల సమయంలో సమాచారాన్ని పంచుకుంటున్నాయి. కానీ నీటి మట్టాలు వేగంగా పెరగడం వల్ల ఒక నిర్దిష్ట ప్రాంతంలో చాలా తక్కువ సమయంలోనే ప్రమాదకర పరిస్థితి ఏర్పడే సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో తమ ఫ్లడ్ మోడల్ ఎంతో కీలకంగా మారుతుందని, అందుకు తగ్గట్టుగానే వివిధ నగరాల్లోనూ పనిచేసే విధంగా ఈ మోడల్‌ను అభివృద్ధి చేశామని చెబుతున్నారు పీహెచ్‌డీ స్కాలర్ సాయిప్రియ.శక్తివంతమైన సాధనంగా మారనుంది : ప్రజల భాగస్వామ్యంతో నడిచే ఈ వినూత్న వ్యవస్థ భవిష్యత్తులో దేశంలోని నగరాలకే కాకుండా ప్రపంచంలోని ఇతర నగరాల్లోనూ వరద ముప్పును ఎదుర్కొనేందుకు ఒక శక్తివంతమైన సాధనంగా మారనుందని చెబుతున్నారీ పరిశోధకులు.

# హిందువులతో పాటు ముస్లింలూ కొలిచే 'వైష్ణవ క్షేత్రం'!



నిత్యం వినిపించే పురుష సూక్తం, భిన్నంగా ఉండే మూలమూర్తి రూపం. హిందువులతోపాటు ముస్లింలూ కొలిచే దైవం శ్రీముష్ణం 'భూ వరాహస్వామి క్షేత్రం'. దేశంలోని ఎనిమిది స్వయంవ్యక్త క్షేత్రాల్లో ఇదీ కూడా ఒకటి. ఈ మహిమాన్విత ఆలయంలో స్వామివారు కొలువైన తీరు ఎంతో ఆసక్తికరం. మరి, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ దివ్యమైన క్షేత్రం ఎక్కడ ఉంది? ఈ ఆలయానికి ఉన్న ప్రాముఖ్యతను ఇప్పుడు తెలుసుకుందాం.హిందువులతో పాటు ముస్లింలూ భక్తి శ్రద్ధలతో కొలిచే 'భూ వరాహస్వామి ఆలయం' తమిళనాడు, కడలూరు జిల్లాలోని శ్రీముష్ణంలో ఉంది. ఏడు అంతస్తుల రాజగోపురంతో భక్తులకు స్వాగతం పలుకుతుంది ఈ టెంపుల్. శ్రీముష్ణం క్షేత్రంలో దర్శనమిచ్చే భూ వరాహస్వామిని పూజిస్తే త్వరగా కల్యాణం జరుగుతుందని, సత్సంతానం కలుగుతుందని, భూ వివాదాలూ– వాస్తుదోషాలూ తొలగిపోతాయని, సొంతింటి కల నెరవేరుతుందని ఓ విశ్వాసం. దేశంలోని 8 స్వయంవ్యక్త వైష్ణవ క్షేత్రాలలో శ్రీముష్ణం కూడా ఒకటిగా ప్రసిద్ధిపొందింది. శ్రీరంగం, తిరుమల, వానమామలై, ముక్తినాథ్, పుష్కర్, బద్రినాథ్, నైమిశారణ్యం మిగతా స్వయంవ్యక్త క్షేత్రాలుగా పేరొందాయి.స్థలపురాణం ఏం చెబుతుందంటే?హిరణ్యాక్షుడు అనే రాక్షసుడు భూదేవిని అపహరించి, రసాతలంలోకి వెళ్లిపోయాడట. అప్పుడు భూమాత శ్రీమహావిష్ణువును ప్రార్థించడంతో స్వామి వరాహమూర్తిగా అవతరించి, ఆ అసురుడిని సంహరించి, భూదేవిని రక్షించాడు. హిరణ్యాక్షుడు చనిపోతూ తనని అనుగ్రహించమని కోరడంతో స్వామి ఆ అసురుడిని చూసేందుకు దక్షిణంవైపు తల తిప్పాడట. తర్వాత అలాగే స్వయంభువుగా శ్రీముష్ణంలో ప్రకటితమయ్యాడనేది పురాణ కథ. అందుకే ఈ దేవాలయంలో స్వామి శిరస్సు దక్షిణంవైపు తిరిగి ఉంటే, మిగతా భాగం పశ్చిమంవైపు ఉంటుంది. స్వామి దేవేరి అయిన లక్ష్మీదేవి అంబుజవల్లిగా కొలువైన ఈ టెంపుల్?ను తంజావూరు రాజులు నిర్మించారు.ఆ గుడిలో చేసే 'పాయసం' కోసం శ్రీకృష్ణుడే రోజూ వస్తాడట! – ఎందుకో తెలుసా? హిందూ–ముస్లిం ఐక్యతకు నిదర్శనం ఈ దేవాలయం!రాజగోపురాన్ని దాటి లోపలికి వెళ్లే భక్తులకు గర్భాలయంలో స్వామిదర్శనం ఇచ్చే తీరు ఆసక్తికరంగా అనిపిస్తుంది. అలాగే, ఇక్కడ ఉండే పదహారు స్తంభాల మండపం, అద్దాల మండపం, పుష్కరిణి ఈ ఆలయానికి వచ్చే భక్తులను మరింత ఆకట్టుకుంటాయి. స్వామివారికి అభిషేకం చేసేటప్పుడు ఈ పదహారు స్తంభాల మండపంలో పఠించే పురుషసూక్తం ఆలయ ప్రాంగణంలో మార్మోగుతుంది. ఇక, సంవత్సరానికి రెండుసార్లు జరిగే విశేష ఉత్సవాలు హిందూ–ముస్లిం ఐక్యతకు నిదర్శంగా నిలుస్తాయి. ఈ దేవాలయంలో కొలువైన స్వామిని ముస్లింలు వరాహ సాహెబ్‌గా పిలుస్తారిక్కడ.ఒకానొకప్పుడు ఈ ప్రాంతాన్ని పాలించే నవాబు చర్మ సమస్యలతో బాధపడేవాడు. ఎంతోమంది డాక్టర్లకు చూపించినా నయం కాకపోవడంతో చివరకు శ్రీముష్ణం స్వామిని దర్శించుకున్నాడట. చర్మ సమస్యలు తగ్గిపోయి, ఆరోగ్యం చేకూరడంతో ఆ నవాబు తన పేరును భూరా సాహెబ్‌గా మార్చుకోవడమే కాక, స్వామినీ వరాహ సాహెబ్‌గా పిలవడం స్టార్ట్ చేశాడట. అందుకే రథోత్సవం నిర్వహిస్తున్నప్పుడు ఆ రథానికి అలంకరించే జెండాను స్థానిక ముస్లింలే సిద్ధంచేసి ఇస్తారు. స్వామి వారికి కానుకల్ని కూడా అందిస్తారు. అలాగే, ఏటా నిర్వహించే ఊరేగింపు ఈ ప్రాంతంలోని హజ్రత్ సయ్యద్ షా రహమతుల్లా దర్గా దగ్గర కొద్దిసేపు ఆగుతుంది. అప్పుడు ముస్లింలు వరాహ స్వామివారికి డ్రైఫ్రూట్స్, బియ్యం, కొబ్బరికాయ వంటివి సమర్పిస్తే, ఆలయ అర్చకులు పట్టు శాలువా, తులసి ఆకుల్ని దర్గాకు ఇస్తారుఇంకా నవరాత్రి, దీపావళి, మకర సంక్రాంతి సమయాల్లో ముస్లింలు అర్ధమండపం వరకూ వచ్చి వరహస్వామిని పూజిస్తారు. ఇక్కడ మరో విశేషం ఏంటంటే, తిరుమలలో ముందుగా వరాహస్వామిని ఆరాధించాకే వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటాం. కానీ, ఇక్కడ మాత్రం వేంకటేశ్వరుడిని దర్శించుకున్నాకే భక్తులు వరాహమూర్తి మందిరానికి వెళ్తారు. ఇతర దేవతలూ కొలువైన ఈ టెంపుల్?లో రామలక్ష్మణులను మోస్తున్న హనుమంతుడినీ చూడొచ్చు.లా చేరుకోవాలంటే?శ్రీముష్ణం దేవాలయానికి విమానంలో రావాలనుకునే భక్తులు తిరుచిరాపల్లి ఎయిర్?పోర్టులో దిగాలి. అక్కడి నుంచి ఈ టంపుల్?ను చేరుకునేందుకు బస్సులు, ప్రైవేటు వాహనాలు అందుబాటులో ఉంటాయి. ఒకవేళ ట్రైన్?లో రావాలనుకునేవారు తిరుచిరాపల్లి రైల్వేస్టేషన్‌లో దిగాల్సి ఉంటుంది. అక్కడి నుంచి ఈ క్షేత్రానికి బస్సులు, ప్రైవేట్ వెహికల్స్?లో వెళ్లొచ్చు.

# ఉపాధ్యాయ సన్మాన సభలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అక్షేపనీయం..!

**హైదరాబాద్ :సెప్టెంబర్ 5**




ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డుల ప్రధానోత్ స్వవంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని టీఎస్‌యూటీఎఫ్( అధ్యక్షులు ఎ. వెంకటి, ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. ఉపాధ్యాయుల పండుగ రోజు వరాలు కురిపించి మురిపిస్తారని ఆశించిన ఉపాధ్యాయులకు సీఎం ఆశాభంగం కలిగించారని వీరు మండిపడ్డారు.మూడేళ్ళుగా పెండింగ్‌ల ఉన్న పీఆర్సీ, ఐదు డిఏలు ప్రకటించి మన్ననలు పొందాల్సిన సమయంలో.. ఉద్యోగుల పోరాటాలను ముఖ్యమంత్రి చులకనగా చూశారని, ఇంకా రెండేళ్ళు ఓపికపట్టమనడం చాలా విచిత్రంగా ఉందని వెంటకి తెలిపారు. మూడేళ్ళ ఆలస్యానికి కారణాలు చెప్పకుండా.. సీఎం దాటవేసే ధోరణిని అవలంబించారని రవి పేర్కొన్నారు.ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటాలు చేసేవారిని చర్చలకు పిలవకుండా, పోరాటంతో సంబంధం లేని వ్యక్తులను ఉటంకిస్తూ ముఖ్యమంత్రి మాట్లాడటం ద్వారా తన రాజనీతిజ్ఞత ప్రదర్శించారని టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు ఎ. వెంకటి తెలిపారు. ఇప్పుడు బలంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీని బలహీనపరచే ఎత్తుగడలో భాగంగానే సీఎం అలా మాట్లాడారని ఆయన మండిపడ్డారు. కానీ కిందిస్థాయి ఉద్యోగులు ఈ విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని, పైగా వారిలో మరింత పోరాట కసి పెర్గిందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని తాము కోరుతున్నామని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి మాటల వల్ల తమ ప్రభుత్వమే అప్రతిష్ట పాలవుతున్న విషయాన్ని గమనించాలని కోరుతున్నట్టు చెప్పారు.ఏది ఏమైనా ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా పీఆర్సీ, డిఏ ఇవ్వకుండా పోరాటం విరమించేది లేదని ప్రభుత్వానికి స్పష్టం చేస్తున్నామని ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. నాయకులుగా పోరాటాలు నిలిపివేయాలని నిర్ణయించినా సరే కింది స్థాయి క్యాడర్ మాత్రం నాయకత్వాలను తిరస్కరించి పోరాటాలకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. అలాంటి పరిస్థితులువస్తే టియస్‌యుటిఎఫ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పక్షాన పోరాటం చేపడుతుందని వారికి భరోసానిస్తున్నాం. కాబట్టి ఇప్పటికైన ప్రభుత్వం బేషజాలకు పోకుండా ఉద్యోగుల డిమాండ్లను నేరవేర్చి ఆందోళనను విరమించేలాచేయాలని కోరుతున్నాం అని రవి తెలిపారు.

# మాదాపూర్‌లో రోడ్డు ప్రమాదం -- ఏడుగురికి గాయాలు





**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
05.09.2026 రాత్రి సుమారు 10:30 గంటలకు ఇనార్బిట్ మాల్ రోడ్‌లోని క్యాపిటల్ ల్యాండ్ గేట్ నం.3 సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఞా34ఱదీ2353 నంబర్ గల ఞజవీ వాహనాన్ని అనిల్ కుమార్ అరోల్లా ర్యాష్‌గా, నిర్లక్ష్యంగా నడుపుతూ ముందుగా వెళ్తున్న యాక్టివాతో పాటు ఇతర వాహనాలను ఢీకొట్టినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది.ఈ ప్రమాదంలో మొత్తం 10 వాహనాలు దెబ్బతినగా, ఏడుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఎవరికీ ప్రాణాపాయం లేదని పోలీసులు తెలిపారు. ఘటనపై మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 1356/2026, దీచీూ సెక్షన్లు 125(ఋ), 281 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యమకారుల హామీల అమలుకు సమరశంఖం

- **హామీలు నెరవేర్చే వరకు పోరాటం ఆగదు**
- **అన్ని జిల్లాల ఉద్యమకారులతో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు**
- **తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి శంకర్ గౌడ్ హెచ్చరిక**






తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను, భవిష్యత్తును పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. కాలయాపన చేయకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో అన్ని జిల్లాల ఉద్యమకారులను ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఆదివారం పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సమితి జిల్లా సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర అపారమని, వారి త్యాగాలను ప్రభుత్వం విస్మరించడం సరికాదన్నారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.రూ.25 వేల పింఛన్.. 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి
సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యమకారులకు ప్రకటించిన గుర్తింపు కార్డులు, ఉచిత బస్ పాస్, నెలకు రూ.25 వేల పింఛన్, 250 గజాల ఇంటి స్థలం హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు గౌరవప్రదమైన జీవితాన్ని కల్పించేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.సదస్సుకు పోటెత్తిన ఉద్యమ కారులుపెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, మంథని, బెల్లంపల్లి, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, చెన్నూర్ తదితర ప్రాంతాల నుంచి ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరుకావడంతో సభాప్రాంగణం కిక్కిరిసిపోయింది. హక్కులు సాధించే వరకు వెనక్కి తగ్గేది లేదని నాయకులు స్పష్టం చేశారు.సభ అధ్యక్షుడు రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదునూరి పర్వతాలు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు అనుముల కళావతి, రాష్ట్ర సెక్రటరీలు సరూప, తూంమ్ పద్మ, రామగుండం ఇన్‌చార్జి నూతి తిరుపతి, జిల్లా అధ్యక్షులు కత్తెరమల్ల రమేష్, జాగటి శాంత, ఉపాధ్యక్షుడు మేకల నారాయణ, పట్టణ అధ్యక్షుడు పొన్నం విజయ్ గౌడ్, నాయకులు నవీన్, పల్లికొండ నర్సింగ్, మంగళారపు తిరుపతి, రేణిగుంట్ల రాజమౌళి, రాచర్ల శ్రీనివాస్, సింగం నాగేష్, కుమారస్వామి, డి. సత్యం, కె.వి. చందు,మంజుల పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి లో రేడియంట్ హై స్కూల్.?

- **సర్వే నంబర్ 23లో నిర్మాణంపై తీవ్ర ఆరోపణలు**
- **బిల్డింగ్ పర్మిషన్ లేకుంటే.. స్కూల్ అనుమతి ఎలా?**
- **సెట్‌బ్యాక్స్, ప్లేగ్రౌండ్, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించారా?**
- **నిర్మాణం పూర్తికాకముందే అనుమతులు ఎలా ఇచ్చారు?**
- **ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? అధికారులే చెప్పాలి!**






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (పీపుల్స్ న్యూస్):**
ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖ అధికారుల పాత్రపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం శ్రీకృష్ణనగర్‌లో సర్వే నంబర్ 23 ప్రభుత్వ భూమిలో రేడియంట్ హై స్కూల్ నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వ భూమి అయితే పాఠశాల నిర్మాణానికి అనుమతులు ఎవరు ఇచ్చారు? భవన నిర్మాణానికి పర్మిషన్ ఉందా? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.స్థానికుల ఆరోపణల ప్రకారం.. సర్వే నంబర్ 23లో పాఠశాల భవన నిర్మాణం చేపడుతున్నప్పటికీ, భవన నిర్మాణానికి సంబంధించిన అన్ని అనుమతులు ఉన్నాయా అన్నది స్పష్టంగా లేదని చెబుతున్నారు. ప్రభుత్వ భూమిపై నిర్మాణం జరుగుతుంటే సంబంధిత రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారు? నిర్మాణాన్ని పరిశీలించారా? ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**బిల్డింగ్ పర్మిషన్ లేకుంటే స్కూల్ అనుమతి ఎలా?**
పాఠశాల నిర్వహణకు అనుమతి ఇచ్చే ముందు భవనం చట్టబద్ధంగా నిర్మించబడిందా? సంబంధిత మున్సిపల్ అనుమతులు ఉన్నాయా? భవన నిర్మాణ నిబంధనలు పాటించారా? అనే అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. అయితే బిల్డింగ్ పర్మిషన్ లేకపోతే విద్యాశాఖ నుంచి స్కూల్ నిర్వహణకు అనుమతి ఎలా వచ్చింది? అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

ఒకవే బిల్డింగ్ పర్మిషన్ ఉంటే.. దాని వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతి లేకుంటే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్న విషయం అధికారుల దృష్టికి రాలేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**నిర్మాణంలోనే స్కూల్‌కు అనుమతులా?**
భవనం నిర్మాణం పూర్తికాకముందే పాఠశాల నిర్వహణకు అనుమతులు ఇచ్చారా? ఇచ్చి ఉంటే ఏ నిబంధనల ప్రకారం ఇచ్చారు? భవనాన్ని అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారా? విద్యార్థుల భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారా? అన్న అంశాలపై స్పష్టత అవసరం.పాఠశాల అనేది వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిరోజూ ఉండే ప్రదేశం. అలాంటి భవన నిర్మాణంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంది.

**సెట్‌బ్యాక్స్.. ప్లేగ్రౌండ్.. ఫైర్ సేఫ్టీ ఎక్కడ?**
రేడియంట్ హై స్కూల్ భవనానికి సంబంధించి అవసరమైన సెట్‌బ్యాక్స్, పార్కింగ్, ప్లేగ్రౌండ్, ఫైర్ సేఫ్టీ, భవన స్థిరత్వం వంటి ప్రమాణాలు పూర్తిస్థాయిలో పాటించారా? అన్నదానిపై అధికారులు సమగ్రంగా తనిఖీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు."రేపు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?" అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల భద్రత విషయంలో అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

**ప్రభుత్వ భూమి అయితే.. అనుమతి ఇచ్చిందెవరు?**
సర్వే నంబర్ 23 ప్రభుత్వ భూమి అన్న స్థానికుల ఆరోపణలు నిజమైతే.. ఆ భూమిపై పాఠశాల భవనం నిర్మాణానికి అనుమతులు ఎలా వచ్చాయన్నది మరింత కీలక ప్రశ్నగా మారుతుంది. రెవెన్యూ రికార్డుల్లో ఆ భూమి స్వరూపం ఏమిటి? ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉంది? భూమికి సంబంధించిన హక్కులు ఎవరి పేరుపై ఉన్నాయి? అనే వివరాలను అధికారులు ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది.
ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత రెవెన్యూ శాఖపై ఉండగా.. నిర్మాణ అనుమతుల విషయంలో టౌన్‌ప్లానింగ్, పాఠశాల నిర్వహణ అనుమతుల విషయంలో విద్యాశాఖ బాధ్యత వహించాల్సి ఉంటుంది. మూడు శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతోనే ఇలాంటి నిర్మాణాలు జరుగుతున్నాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అక్రమ నిర్మాణాలకు రాజకీయ అండ ఉందా?**
సూరారం శ్రీకృష్ణ నగర్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఇప్పటికే వినిపిస్తున్నాయి. కొందరు నిర్మాణదారులు తమకు ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయని చెప్పుకుంటున్నారన్న స్థానికుల ఆరోపణలు కూడా ఉన్నాయి.ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? అక్రమ నిర్మాణాలకు నిజంగానే రాజకీయ రక్షణ ఉందా? ఉంటే ఆ రక్షణ ఎవరిది? అన్న విషయాలను ఉన్నతాధికారులు విచారణ ద్వారా తేల్చాల్సిన అవసరం ఉంది.

**డీఈఓ, ఎంఈఓలకు స్థానికుల విజ్ఞప్తి.**
సూరారం శ్రీకృష్ణనగర్‌లోని సర్వే నంబర్ 23లో రేడియంట్ హై స్కూల్‌కు సంబంధించిన అన్ని అనుమతులను సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బిల్డింగ్ పర్మిషన్, ఫైర్ సేఫ్టీ, ప్లేగ్రౌండ్, సెట్‌బ్యాక్స్, భవన స్థిరత్వం, పాఠశాల నిర్వహణ అనుమతుల వివరాలను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## "పైసలు కొట్టు.. ఇల్లు కట్టు"

# ఇదేనా టౌన్ ప్లానింగ్ తీరు?

- సీఎంసీ ఆదేశాలకు గాజులరామారం టౌన్ ప్లానింగ్ అధికారులు తూట్లు?
- ముడుపులు ముట్టితే అక్రమ నిర్మాణాలకు రక్షణ.. ఇవ్వకపోతేనే కూల్చివేతలా?
- అక్రమ నిర్మాణాలపై చర్యల్లో ఈ వివక్ష ఎందుకు? అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం.









సూరారం శ్రీకృష్ణ నగర్ వద్ద అక్రమ నిర్మాణం.


మల్లారెడ్డి నగర్ ఫేస్ 2 ప్రాంతంలో అనుమతి మించి అక్రమ నిర్మాణం.


సీతారామ దేవాలయం ట్రైన్స్ ఆపోజిట్ అక్రమ సెల్లార్ కమర్షియల్ భవనం నిర్మాణం.

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (పీపుల్స్ న్యూస్)**

అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నా.. గాజులరామారం సర్కిల్-57 టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు మాత్రం అందుకు భిన్నంగా ఉందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "ముడుపులు ముట్టిన నిర్మాణాల జోలికి వెళ్లరు.. ముడుపులు ఇవ్వని నిర్మాణాలపై మాత్రం కొరడా ఝుళిపిస్తారు" అన్న ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. గాజులరామారం సర్కిల్ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా, నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు సాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరోవైపు కొన్నిచోట్ల మాత్రం హడావుడిగా కూల్చివేతలు చేపడుతున్నారని, అక్రమ నిర్మాణాలపై చర్యల్లో ఈ తేడా ఎందుకని ప్రశ్నిస్తున్నారు.

### సీఎంసీ ఆదేశాలు బేఖాతరా?

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని సీఎంసీ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటి అమలు ఎంతవరకు జరుగుతోందన్నది ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు అంటున్నారు. ఆదేశాలు కాగితాలకే పరిమితమవుతున్నాయా? లేక వాటిని అమలు చేయడంలో అధికారుల మధ్య సమన్వయ లోపమా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. "ముడుపులు ఇస్తే నో కూల్చివేత" అన్న ఆరోపణలపై సమాధానం ఎవరిది? అక్రమ నిర్మాణాల వద్ద నుంచి ముడుపులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజమైతే.. ఆ డబ్బు ఎక్కడికి వెళ్తోంది? ఎవరి జేబుల్లోకి చేరుతోంది? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు, అధికారిక ధృవీకరణ వెలువడాల్సి ఉంది. సీఎంసీ ఆదాయానికి గండి.. అధికారుల జేబులకు లాభమా?

అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం ద్వారా ఒకవైపు ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లుతుంటే.. మరోవైపు వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు మరింత తీవ్రంగా వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ వ్యవస్థే వాటికి అండగా నిలుస్తోందన్న ఆరోపణలు నిజమైతే, ఇది ప్రజా పాలనకు మచ్చ కాదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### ఉన్నతాధికారులు దృష్టి సారించాలి

గాజులరామారం సర్కిల్-57 పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై ఒకే విధమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే అధికారులపై వస్తున్న ముడుపుల ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను నిగ్గుతేల్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయునికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సత్కారం



**విజయనగరం, సెప్టెంబర్ 6**

గజపతినగరం నియోజకవర్గం జామి మండలం చిల్లపాలెం మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కొల్లి రమణమ్మను రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సత్కరించారు. విజయనగరంలోని రమణమ్మ ఔ/శీ రంధి అర్జున్ మహేశ్ స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా ఉత్సాహంగా శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి తోపాటు టిడిపి సీనియర్ నాయకులు కొండపల్లి కొండలరావు, గంట్యాడ టిడిపి మండల అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7వ తేదీ సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్ ల నిర్వహణ

- 1100 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు, స్థితి తెలుసుకోవచ్చు
- అధికారిక వెబ్‌సైట్ meekosam.ap.gov.in ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు, అర్జీ స్థితి తెలుసుకోవచ్చు





ప్రచురణార్థం

గౌరవజిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లాలో ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలు

గౌరవ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, ఐ.ఏ.ఎస్ గారి ఆదేశాల మేరకు, ప్రజలకు ఆధార్ సంబంధిత సేవలను సులభంగా, వేగవంతంగా అందించేందుకు ఎన్టీఆర్ జిల్లాలోని ఎంపిక చేయబడిన స్వర్ణ గ్రామం మరియు స్వర్ణ వార్డు (SGSW) కార్యాలయాలతో పాటు ఎంపిక చేయబడిన ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో కూడా ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలు ది :08.09.2026 నుండి 11.09.2026 వరకు మరియు ది :21.09.2026 నుండి 25.09.2026 వరకు నిర్వహించబడును.

ఈ ప్రత్యేక శిబిరాలలోకొత్త ఆధార్ నమోదు, ఆధార్‌లో పేరు, చిరునామా, జనన తేదీ, మొబైల్ నంబర్, బయోమెట్రిక్ వివరాల నవీకరణ, పిల్లల బయోమెట్రిక్ అప్‌డేట్ (5 to 15, 15 & పైబడి సంవత్సరాలు), అలాగే ఇతర ఆధార్ సంబంధిత సవరణ సేవలుఅందించబడును .

గౌరవజిల్లా కలెక్టర్ గారు ఆధార్ సేవలను ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విద్యార్థులకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా పాఠశాలల్లో కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు.

అందువల్ల, ఆధార్ నమోదు లేదా ఆధార్ వివరాల నవీకరణ అవసరమున్న ప్రతి పౌరుడు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అందరకి విజ్ఞప్తి చేయడమైనది.

స్థలం : విజయవాడ
తేదీ : 06.09.2026.

జిల్లా కలెక్టర్ గారి తరపున
జిల్లా స్వర్ణ గ్రామం /స్వర్ణ వార్డు అధికారి

**ఏలూరు, సెప్టెంబర్, 6 :** ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఈనెల , 7వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయిలో యధావిధిగా లిపిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించ బడతాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి తెలుసుకోవచ్చున్నారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ .ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి స్పష్టం చేశారు. (గ్రా+వా) సేవలను సెప్టెంబర్, 7వ తేదీ సోమవారం మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చున్నారు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్:ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు

# పిల్లలు తినడానికి మారాం చేస్తున్నారా? - ఇలా చేయాలంటున్న నిపుణులు




తల్లికి ఎదురయ్యే క్లిష్టమైన పనుల్లో పిల్లలకు తినిపించడం ఒకటి. ఎంత మంచిదైనా నచ్చకపోతే వాళ్లు తినడానికి మారాం చేస్తుంటారు. అయితే, కొన్ని ఆహార పదార్థాలు మంచివి కాకపోయినా తింటూనే ఉంటారు. దీనికి నిపుణులు కొన్ని చిట్కాలు సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

అవసరమైన పోషకాలు : పిల్లలు పెరుగుతున్న కొద్దీ జీవక్రియ స్థాయిలు మారుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. వాళ్ల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు విటమిన్లు, ఖనిజ లవణాలు అధిక మోతాదులో అందాలని అంటున్నారు. ముఖ్యంగా, విటమిన్ డి, క్యాల్షియం, జింక్, మెగ్నీషియం, ఒమేగా 3 లోపం లేకుండా చూడాలని సూచిస్తున్నారు.పిల్లల డైట్ ప్లాన్ : రోజంతా కొద్ది మోతాదులో ఏదో ఒకటి తింటూనే ఉండాలి. భోజనంతో పాటు స్నాక్స్?గా పండ్లు, నట్స్, పాల ఉత్పత్తులు, ధాన్యాలు, చిరుధాన్యాల ఉత్పత్తులు ఇవ్వొచ్చని ఎఫ్ఎ పేర్కొంది. ప్రతి కిలో బరువును 1.5 గ్రాములు ప్రొటీన్ ఇవ్వాలని సూచిస్తున్నారు. ఎముకల అభివృద్ధికి క్యాల్షియం, రక్త కణాల ఉత్పత్తికి ఐరన్ అధిక మోతాదులో అవసరమని పేర్కొంటున్నారు. బీన్స్, బఠానీలు, గింజలు, విత్తనాలు, ఇతర మొక్కల ఆధారిత ఆరోగ్యకరమైన ప్రొటీన్ ఎంపికలతో పాటు చేపలు, గుడ్లు, కోడి మాంసాన్ని కూడా ఎంచుకోవాలని మెదడు ఆరోగ్యానికి : మెదడు అభివృద్ధికి ఒమేగా 3 ఆహారం అవసరమంటున్నారు నిపుణులు. అంటే, చియా గింజలు, వాల్?నట్స్, బాదం, అవకాడో, పిస్తా, నెయ్యి, చేపలను తరచూ అందించాలని చెబుతున్నారు.

పరగడుపున నీరు తాగుతున్నారా? - మీ శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా?

పిల్లల ఈటింగ్ హ్యాబిట్స్ : తింటున్నప్పుడు ప్రశాంతమైన వాతావరణం ఉండాలంటున్నారు నిపుణులు. వాళ్లకి నచ్చిన వాటితోపాటు అప్పుడప్పుడూ కొత్తవీ అలవాటు చేయాలంటున్నారు. కొత్తవి అలవాటు కావడానికి 15 రోజులు పడుతుందని తెలియజేస్తున్నారు. అంత వరకూ కొద్దికొద్దిగా ఇస్తుండాలని వివరిస్తున్నారు. రుచిని చూసి కాదు, పోషకాలు చూసి తినడం నేర్పాలని పేర్కొంటున్నారు. బిఉండకూడదని అంటున్నారు. ఆహారం లేదా ఇతర విషయాల్ని మాట్లాడుకుంటూ తినేలా ,న్న రకాల ఆహార పదార్థాలను పరిచయం చేస్తే వాటిలోంచి ఆరోగ్యకరమైన వాటిని ఎంపిక చేసుకోగలరని వివరిస్తున్నారు.పిల్లల వయస్సును బట్టి ఆహారం జావలాగా, మెత్తగా సులభంగా నమిలేలా ఉండేట్టు చూడాలని పేర్కొంటున్నారు.

పిల్లలు ఎప్పుడూ ఉన్న వాటిలో నచ్చింది ఎంచుకుంటారు. క్యారెట్ లేదా కీరా, పండ్లు లేదా పెరుగు ఇలా మంచి వాటిలోంచే ఒకటి ఎంచుకునేలా అలవాటు చేసుకోవాలని తెలియజేస్తున్నారు.ఆకారం, రంగు, వడ్డనలో భిన్నత్వం.. ఈ రకంగానూ ఆకర్షించేలా చూడాలని నిపుణులు చెబుతున్నారు. తినేటప్పుడు ఫోన్?, టీవీ లాంటివి ఉండకూడదని అంటున్నారు. ఆహారం లేదా ఇతర విషయాల్ని మాట్లాడుకుంటూ తినేలా అలవాటు చేయాలని తెలియజేస్తున్నారు.

ఆహార పదార్థాలు కొనడం, వాటిని శు భ్రపరచడం, ముక్కలు చేయడం అలవాటు చేయాలని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఆహార తయారీ విధానం, అందులోని శ్రమా తెలుస్తాయని అంటున్నారు. తద్వారా తినడాన్ని ఇష్టపడతారట. దీంతో ఆహార వృథా తగ్గుతుందని తెలియజేస్తున్నారు.

అలాగే, ఆకలి వేసినప్పుడు ఏదైనా కావాలని అడగడం, పొట్ట నిండాక చాలని చెప్పడం నేర్పాలని సూచిస్తున్నారు.పిల్లలు ఎప్పుడూ ఉన్న వాటిలో నచ్చింది ఎంచుకుంటారు. క్యారెట్ లేదా కీరా, పండ్లు లేదా పెరుగు ఇలా మంచి వాటిలోంచే ఒకటి ఎంచుకునేలా అలవాటు చేసుకోవాలని తెలియజేస్తున్నారు.ఆకారం, రంగు, వడ్డనలో భిన్నత్వం.. ఈ రకంగానూ ఆకర్షించేలా చూడాలని నిపుణులు చెబుతున్నారు. తినేటప్పుడు ఫోన్?, టీవీ లాంటివి ఉండకూడదని అంటున్నారు. ఆహారం లేదా ఇతర విషయాల్ని మాట్లాడుకుంటూ తినేలా చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ప్రెగ్నెన్సీలో స్వీట్స్ తినొచ్చా? - నిపుణుల సమాధానం ఇదే!

ప్రెగ్నెన్సీ టైంలో హార్మోన్లలో ఎన్నో రకాల మార్పులు వస్తుంటాయి. ఇవి శారీరకంగా, మానసికంగా పలు రకాల ప్రభావాలను చూపుతుంటాయి. అందుకే, కొన్ని ప్రత్యేకమైన ఆహార పదార్థాలను తినాలనే కోరిక విపరీతంగా పెరుగుతుంది. దీనినే సాధారణంగా "ప్రెగ్నెన్సీ క్రేవింగ్స్" అని పిలుస్తారు. ఈ క్రేవింగ్స్‌లో అన్నిటికంటే ముఖ్యంగా స్వీట్స్, ఐస్‌క్రీమ్‌లు, చాక్లెట్లు తినాలనే కోరిక ఎక్కువగా అనిపిస్తుందట. అయితే, కొందరు మహిళలకు గర్భధారణ మధుమేహం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందట. అది పుట్టబోయే బిడ్డకూ సంక్రమించే ప్రమాదం కూడా ఉండొచ్చట. మరి, ఇలాంటి పరిస్థితుల్లో ప్రెగ్నెన్సీ టైంలో స్వీట్స్ తినొచ్చా? లేదా? అనేది ఇప్పుడు తెలుసుకుందాం!చాలా మంది గర్భిణులలో చక్కెర స్థాయిలు ఐదో నెల నుంచి పెరుగుతాయట. కొంతమందికి మొదటి నెల నుంచే మొదలైతే.. ఇంకొందరికి ఏడు, ఎనిమిది నెలల్లో పెరుగుతాయంటున్నారు ప్రముఖ పోషకాహార నిపుణురాలు డాక్టర్ జానకీ శ్రీనాథ్. ఈ చక్కెర స్థాయిలు నిలకడగా ఉన్నప్పుడు గర్భస్థ శిశువు ఆరోగ్యంగా పెరుగుతుందని పలు అధ్యస్వీట్స్ ప్రమాదకరమా? : మనకు రోజుకి 20 గ్రా. చక్కెర అవసరమంటున్నారు డాక్టర్ జానకీ శ్రీనాథ్. అది కూడా చక్కెర స్థాయిలు నిలకడగా ఉన్నప్పుడు మాత్రమే తీసుకోవాలని చెబుతున్నారు. అయితే, కొంతమంది గర్భిణులు మాత్రం రోజూ స్వీట్స్ ఎక్కువగా తింటూ ఉంటారట. చాలా స్వీట్స్ తయారీలో పాలు, పంచదార, నెయ్యి, నూనెలు, పిండి పదార్థాలు లాంటి వాడుతుంటారని వివరిస్తున్నారు. కొన్ని రకాల స్వీట్స్?ను పాకం పడతారు. వీటివల్ల శరీరంలో కేలరీలు పెరుగుతాయంటున్నారు. దీంతో బరువు పెరిగి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఒక్కసారిగా అధికమవుతాయని



చెబుతున్నారు. దీని ప్రభావం శిశువు ఎదుగుదలపైనా పడుతుందట. కాబట్టి, ఇప్పుడు ఏం తినాలి, ఎంత తినాలి అనేది వారి ఎత్తు, బరువులపై ఆధారపడి ఉంటుందని పేర్కొంటున్నారు.మోకాలి నొప్పులా? - ఈ జాగ్రత్తలు తీసుకోవాలంటున్న నిపుణులు!

డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందా? : గర్భధారణ సమయంలో ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు వంటి పోషకాహారం తీసుకోవాలని డాక్టర్ జానకీ శ్రీనాథ్ సూచిస్తున్నారు. తీపి తక్కువ ఉండే స్వీట్స్ అప్పుడప్పుడు తింటే పర్వాలేదని చెబుతున్నారు. కానీ, ఒకేసారి ఎక్కువ మొత్తంగా తినొద్దని సలహా ఇస్తున్నారు. అలాగే, కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా డయాబెటిస్ ఉంటే కాస్త జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. ఎందుకంటే, ఒక్కోసారి తల్లి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిల్లోని హెచ్చుతగ్గుల వల్ల ఉమ్మనీరు ఎక్కువై నెలలు నిండకుండానే డెలివరీ అయ్యే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు.

అంతేకాదు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందట. భవిష్యత్తులో తల్లీబిడ్డలకు మధుమేహం వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో నెలల నిండే కొద్ది తీపి పదార్థాలు తగ్గించి పోషకాహారం తీసుకోవాలని తెలియజేస్తున్నారు. అలాగే, బ్రౌన్ షుగర్, రెడీ టూ యూజ్ షుగర్ సిరప్, బెల్లం వంటివి కూడా ఈ సమయంలో తీసుకోకపోవడమే మంచిదని చెబుతున్నారు. అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని వివరిస్తున్నారు.

చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# తిరుమల యాత్ర సంపూర్ణం కావాలా?- తిరుచానూరులోని ఆ ఆలయాన్ని తప్పక దర్శించాల్సిందే!- ఎందుకో తెలుసా?

తిరుపతి నగరం ఆలయాల నగరంగా ప్రసిద్ధి చెందింది. కొండపైన శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు తిరుపతి పరిసరాల్లోని ఆలయాలను కూడా దర్శించడం సంప్రదాయం. ముఖ్యంగా తిరుచానూరు సందర్శనతోనే తిరుమల యాత్ర సంపూర్ణం అవుతుందని వేంకటాచల మహత్యంలో వివరించి ఉంది. అలాగే తిరుచానూరు అలివేలు మంగమ్మ ఆలయానికి అతి సమీపంలో కొలువైన శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవాలయం ఎంతో ప్రాచీనమైనది, చారిత్రక ప్రాధాన్యత కలిగినది. ఈ కథనంలో అతి ప్రాచీనమైన సూర్యనారాయణ స్వామి ఆలయ విశేషాలు తెలుసుకుందాం.



### శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం ఎక్కడుంది?

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం ఒక అనుబంధ దేవాలయం. అమ్మవారి ఆలయ పుష్కరిణి అయిన పద్మసరోవరానికి తూర్పు తీరాన, పశ్చిమాభిముఖంగా సూర్యనారాయణ స్వామి ఆలయం నెలకొని ఉంది.

### ఆలయ స్థల పురాణం

భృగు మహర్షి శ్రీమహావిష్ణువు వక్షస్థలాన్ని తన్నడంతో ఆగ్రహించిన లక్ష్మీదేవి వైకుంఠాన్ని విడిచి భూలోకం లోని కొల్హాపూర్ చేరుకుంటుంది. లక్ష్మీదేవి ఎడబాటును భరించలేని శ్రీహరి వైకుంఠాన్ని వీడి భూలోకమంతా లక్ష్మీదేవి కోసం వెతుకుతారు. ఆ సమయంలో ఒక దైవవాణి స్వామివారితో "స్వర్ణముఖి నది తీరంలోని శుకమహర్షి ఆశ్రమ ప్రాంతంలో ఒక పద్మ సరోవరాన్ని నిర్మించి, సూర్యభగవానుడిని 12 సంవత్సరాల పాటు కఠిన తపస్సు చేస్తే లక్ష్మీదేవి తిరిగి లభిస్తుంది" అని చెబుతుంది.

### శ్రీలక్ష్మి కోసం శ్రీహరి తపస్సు

ఆకాశవాణి ఆదేశం ప్రకారం, శ్రీనివాసుడు తన ఈటెతో ఇక్కడ ఒక పెద్ద సరస్సును తవ్వి, దేవలోకం నుంచి తెచ్చిన బంగారు తామరలను అందులో నాటారు. అందుకే ఈ సరస్సుకు పద్మ సరోవరమని పేరు వచ్చింది. ఈ సరస్సు తూర్పు తీరాన సాక్షాత్తూ ఆ వేంకటేశ్వర స్వామివారే సూర్యనారాయణ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, సూర్యభగవానుడిని అర్చించారు. శ్రీహరి భక్తిశ్రద్ధలతో సూర్య మంత్రాలను జపిస్తూ, రోజుకు వెయ్యి బంగారు పద్మాలతో 12 ఏళ్లు సూర్యుని గురించి కఠినమైన తపస్సు ఆచరిస్తాడు. శ్రీహరి తపస్సుకు మెచ్చి, కార్తిక శుద్ధ పంచమి నాడు పద్మ సరోవరంలోని బంగారు పద్మం నుంచి పద్మావతి దేవిగా లక్ష్మీదేవి ఆవిర్భవించింది.

### ఆలయ చరిత్ర

ఆలయ చరిత్రను పరిశీలించి చూస్తే ఈ ఆలయంలో 6, 7వ శతాబ్దాల నుంచే పూజలు జరుగుతున్నట్లుగా ఆధారాలు ఉన్నాయి. విజయనగర రాజుల కాలంలో ఈ ఆలయం ఎంతో వైభవంగా విరాజిల్లింది. అనంతరం 1866లో మహంతుల పరిపాలనలో 'ధర్మదాసు జీ మహంత్' ఈ ఆలయాన్ని పునర్నిర్మించి, మళ్లీ స్వామివారిని ప్రతిష్ఠించారు. ప్రస్తుతం ఈ ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధీనంలో ఉంది.

### ఆలయ విశేషాలు

శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ముఖమండపం, అర్ధమండపం, గర్భాలయం ఉన్నాయి. గర్భాలయంలోని సూర్యనారాయణ స్వామి మూలవిరాట్ నిలువెత్తు నల్లని శిలా రూపంలో అద్భుతంగా ఉంటుంది. పద్మపీఠంపై నిలబడి, రెండు చేతుల్లో పద్మాలను ధరించి, కిరీట హారాలతో స్వామివారు భక్తులకు అభయప్రదానం చేస్తూ దర్శనమిస్తారు. గర్భాలసుమారు మూడున్నర అడుగుల ఎత్తున్న ఉత్సవమూర్తి కూడా కొలువై ఉంటుంది.

### పూజోత్సవాలు

తిరుచానూరు శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో అత్యంత విశేషమైన సేవ ఆదివారం జరిగే అభిషేకం. ప్రతి ఆదివారం ఉదయం స్వామివారికి వేదమంత్రాల నడుమ పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో దాదాపు ఒక గంట పాటు వైభవంగా అభిషేకం నిర్వహిస్తారు. ప్రతి నెలా వచ్చే స్వామివారి జన్మనక్షత్రమైన 'హస్తా నక్షత్రం' రోజున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆ రోజు ఉదయం ప్రత్యేక పూజల అనంతరం, సాయంత్రం వేళ స్వామివారిని బంగారు తిరుచ్చి అంటే పల్లకిపై ఉంచి తిరుచానూరు మాడ వీధుల్లో వైభవంగా ఊరేగిస్తారు.

### రథసప్తమి వైభవం

ప్రతి సంవత్సరం మాఘమాసంలో వచ్చే రథసప్తమి పర్వదినాన ఈ ఆలయంలో సూర్యప్రభ వాహన సేవ, ప్రత్యేక ఆరాధనలు అత్యంత వైభవంగా జరుగుతాయి.

### ఆరోగ్య ప్రదాత

"ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్" అంటారు. తిరుచానూరులో అమ్మవారు ఆవిర్భవించిన పద్మసరోవరంలో పవిత్ర స్నానం ఆచరించి, ఇక్కడి సూర్యనారాయణ స్వామిని దర్శించుకుంటే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, చర్మవ్యాధులు, కంటి సమస్యలు తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని పురాణాలు చెబుతున్నాయి. అలాగే జాతకంలో సూర్య గ్రహ దోషాలు ఉన్నవారు, నవగ్రహ పీడితులు ఇక్కడ అభిషేకం లేదా అర్చన చేయించుకుంటే ఆ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం.

తిరుమల యాత్ర ఈ దర్శనంతోనే సంపూర్ణం తిరుమల శ్రీవారిని, తిరుచానూరు అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఇక్కడి పద్మ సరోవరం ఒడ్డున ఉన్న ఈ సూర్యనారాయణ స్వామిని కూడా దర్శించుకున్నప్పుడే వారి తిరుమల యాత్ర సుసంపన్నం అవుతుందని వేంకటాచల మహత్యంలో వివరించి ఉంది.మనం కూడా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లినప్పుడు తిరుచానూరు శ్రీ సూర్యనారాయణ స్వామిని కూడా దర్శించి గ్రహపీడలు తొలగించుకుని ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.

ముఖ్య గమనిక : ఒక్కరోజు నైవేద్యం పెట్టకపోయినా అక్కడ కృష్ణుడి విగ్రహం చిన్నగా అవుతుందట! ఎందుకలా?పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో

# పాతకాలం నాటి స్పెషల్ చికెన్ కర్రీ.. ఇదొక్కటి వేస్తే నీచు వాసన రాదు.. అద్భుతమే.

ఆదివారం వచ్చిందంటే చాలు.. నాన్‌వెజ్ ప్రియులు చికెన్‌ను ఇష్టంగా తింటారు. కర్రీ, ఫ్రై తోపాటు.. పలు రకాలుగా వండుకుంటారు.. అయితే.. చికెన్ కర్రీలో డిఫరెంట్ స్టైల్ ప్రయత్నిస్తూ.. తింటుంటే ఆ రుచే వేరు.. ఈ కథనంలో ఆంధ్ర స్టైల్ చికెన్ కర్రీని ఇంట్లోనే అత్యంత రుచిగా, సులభంగా, నీచు వాసన లేకుండా ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.. ఈ కోడి కూర అన్నంలోకైనా, చపాతీ, రాగి సంకటి, పూరి, లేదా గారెలతో కూడా అద్భుతమైన రుచిని అందిస్తుంది. ఈ రెసిపీని అనుసరించి, మీరు చిక్కటి గ్రేవీతో కూడిన ఫ్లేవర్‌ఫుల్ చికెన్ కర్రీని నీచు వాసన లేకుండా ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుదాం.తయారీ విధానం:చికెన్ శుభ్రపరచడం: ముందుగా 1 కిలోగ్రాము చికెన్‌ను ఒక టీస్పూన్ ఉప్పు, అర టీస్పూన్ పసుపు వేసి బాగా కలిపి, నీచు వాసన పోయేలా శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. ఈ పద్ధతిలో కడిగిన చికెన్‌ను మళ్ళీ మ్యారినేట్ చేయాల్సిన అవసరం లేదు.నూనె వేడి చేయుట: స్టవ్ ఆన్ చేసి కడాయి పెట్టి, అందులో 4-5 టేబుల్ స్పూన్ల నూనె తీసుకోవాలి. ఈ కర్రీకి నూనె కొంచెం ఎక్కువగానే అవసరం అవుతుంది. నూనె వేడయ్యాక, పొడవుగా తరిగిన 2-3 పచ్చిమిరపకాయ ముక్కలు, కొంచెం కరివేపాకు వేసి వేయించాలి.ఉల్లిపాయలు వేయించుట: పచ్చిమిరపకాయలు, కరివేపాకు వేగిన తర్వాత, సన్నగా తరిగిన 2 మీడియం సైజు ఉల్లిపాయలను వేసి బంగారు రంగు వచ్చేవరకు మధ్యమధ్యలో కలుపుతూ బాగా వేయించాలి. ఉదీనివల్ల మసాలాలు మాడిపోకుండా ఉంటాయి. ఇప్పుడు మంటను లో ఫ్లేమ్‌లో పెట్టి, మధ్యమధ్యలో కలుపుతూ నాలుగైదు నిమిషాలు ఉడికించాలి. దీనివల్ల ఉప్పు, కారం, మసాలాలు చికెన్ ముక్కలకు చక్కగా పడతాయి.గ్రేవీ కోసం నీళ్లు:ఐదు నిమిషాల తర్వాత మూత తీసి ఒకసారి కలిపి, గ్రేవీకి సరిపడా నీళ్లను పోసుకోవాలి. చికెన్ ముక్కలు మునిగేంతవరకు నీళ్లు పోసుకుంటే గ్రేవీ పల్చగా లేదా మరీ చిక్కగా కాకుండా మధ్యస్తంగా వస్తుంది. చిక్కగా కావాలంటే కొద్దిగా నీళ్లు పోసుకోవచ్చు.ఉడికించుట: ఇప్పుడు మంటను మీడియం ఫ్లేమ్‌లో పెట్టి, చికెన్ ముక్కలు ల్లిపాయలు సరిగ్గా వేగకపోతే కూర రుచి అంతగా ఉండదు.



చికెన్, అల్లం వెల్లుల్లి వేయుట: ఉల్లిపాయలు వేగిన తర్వాత, అర టీస్పూన్ పసుపు వేసి కలిపి, శుభ్రం చేసి పెట్టుకున్న చికెన్ ముక్కలను వేయాలి. అలాగే, ఫ్రెష్‌గా దంచిన రెండు టేబుల్ స్పూన్ల అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి, చికెన్‌తో పాటు అల్లం వెల్లుల్లి పేస్ట్ పచ్చి వాసన పోయేంతవరకు, ముక్కలు నూనెలో చక్కగా వేగేంతవరకు (సుమారు 3-4 నిమిషాలు) వేయించాలి.మసాలా పేస్ట్ తయారీ: మరోపక్క, ఒక చిన్న మిక్సీ గిన్నెలో ఒక టేబుల్ స్పూన్ ధనియాలు, ఒక టీస్పూన్ జీలకర్ర, ఒక టేబుల్ స్పూన్ గసగసాలు, 10-11 లవంగాలు, 2-3 చిన్న దాల్చినచెక్క ముక్కలు, 4-5 యాలకులు, 12-13 జీడిపప్పు పలుకులు తీసుకుని, ముందుగా నీళ్లు లేకుండా ఒకసారి గ్రైండ్ చేయాలి. ఆ తర్వాత కొద్దిగా నీళ్లు కలుపుతూ మెత్తటి పేస్ట్‌లా రుబ్బుకోవాలి. మసాలా ఎంత మెత్తగా గ్రైండ్ చేస్తే గ్రేవీ అంత బాగుంటుంది.మసాలాలు కలుపుట: చికెన్ చక్కగా వేగిన తర్వాత, రుచికి సరిపడా ఉప్పు, 2 టేబుల్ స్పూన్ల కారం, అలాగే మనం రుబ్బుకున్న మసాలా ముద్దను వేసి బాగా కలపాలి. ముక్కలు విరగకుండా అంచుల చుట్టూ గరిట తిప్పుతూ కలపాలి.నీళ్లు ర్చుట: మిక్సీ గిన్నెలో మిగిలిపోయిన మసాలాను పావు కప్పు నీళ్లు వేసి కడిగి కడాయిలో పోయాలి. దీనివల్ల మసాలాలు మాడిపోకుండా ఉంటాయి. ఇప్పుడు మంటను లో ఫ్లేమ్‌లో పెట్టి, మధ్యమధ్యలో కలుపుతూ నాలుగైదు నిమిషాలు ఉడికించాలి. దీనివల్ల ఉప్పు, కారం, మసాలాలు చికెన్ ముక్కలకు చక్కగా పడతాయి.గ్రేవీ కోసం నీళ్లు:ఐదు నిమిషాల తర్వాత మూత తీసి ఒకసారి కలిపి, గ్రేవీకి సరిపడా నీళ్లను పోసుకోవాలి. చికెన్ ముక్కలు మునిగేంతవరకు నీళ్లు పోసుకుంటే గ్రేవీ పల్చగా లేదా మరీ చిక్కగా కాకుండా మధ్యస్తంగా వస్తుంది. చిక్కగా కావాలంటే కొద్దిగా తక్కువ నీళ్లు పోసుకోవచ్చు.ఉడికించుట: ఇప్పుడు మంటను మీడియం ఫ్లేమ్‌లో పెట్టి, చికెన్ ముక్కలు మెత్తగా ఉడికేంతవరకు (కనీసం 15 నుండి 20 నిమిషాలు) మధ్యమధ్యలో కలుపుతూ ఉడికించాలి. 15-18 నిమిషాల తర్వాత చికెన్ మెత్తగా ఉడికిపోతుంది.చివరి మెరుగులు: చివరిగా ఒక టీస్పూన్ గరం మసాలా పొడి, కొద్దిగా సన్నగా తరిగిన కొత్తిమీర ఆకును వేసి ఒకసారి కలిపి, మళ్లీ ఒక నిమిషం పాటు ఉడకనిచ్చి స్టవ్ ఆఫ్ చేయాలి.ఈ పద్ధతిలో తయారుచేసిన ఆంధ్ర స్టైల్ చికెన్ కర్రీ మంచి ఫ్లేవర్‌ఫుల్‌గా, చాలా రుచిగా ఉంటుంది. గిన్నెలో వండుకోవచ్చు లేదా త్వరగా కావాలంటే కుక్కర్‌లో కూడా చేసుకోవచ్చు. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ట్రై చేసి చూడండి.

సోమవారం,
సెప్టెంబర్ 07, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# దశాబ్దాల వంతెన కలను నిజం చేస్తూ నిర్మాణానికి శ్రీకారం

- మర్రివలస ప్రజల హర్షద్వానాల మధ్య శంకుస్థాపన
- ఎన్నికల హామీ నెరవేర్చటం పట్ల సంతోషం
- 6 కోట్ల 50 లక్షల రూపాయలతో వంతెన నిర్మాణం
- 10 లక్షలతో నిర్మించిన పంచాయితీ భవనం ప్రారంభం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు





**గజపతినగరం, సెప్టెంబర్ 6,**
మండలంలోని మర్రివలస ప్రజల దశాబ్దాల వంతెన కలను నిజం చేస్తూ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

ఆంద్ర ఆర్ ఆ బి రోడ్డు నుండి మర్రివలస వరకు 6 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టబోయే రోడ్డు మరియు వంతెన నిర్మాణానికి మర్రి వలస ప్రజల హర్షద్వానాల మధ్య ఆదివారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. 10 లక్షల రూపాయలతో నిర్మించిన మర్రివలస గ్రామ పంచాయితీ భవనాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్దానం మేరకు మర్రివలస ప్రజల చిరకాల వాంఛ అయిన వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఆధ్వర్యంలో నాటి శాసనసభ్యులు డాక్టర్ కే ఏ నాయుడు గారి ఆధ్వర్యంలో గతంలోనే చంపావతి ప్రవహించే కొనిస, పట్రువాడ, మరివలస గ్రామాల రాకపోకల నిమిత్తం వంతెనల నిర్మాణానికి నాంది పలకడం జరిగిందన్నారు. అందులో భాగంగానే యువ నాయకులు నారా లోకేష్ కొనిస, పట్రువాడ వంతెనలను పూర్తిచేసి ప్రారంభించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని దత్తి పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారు వచ్చిన సందర్భంలో నియోజకవర్గానికి సార్వగడ్డ రిజర్వాయర్, మరివలస, జామి మండలం లో వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని ముఖ్యమంత్రి వెంటనే వరాలు ప్రకటించడం జరిగిందన్నారు. పెండింగ్లో ఉన్న మర్రివలస వంతెన నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక దృష్టితో కేంద్ర ప్రభుత్వ సహకారంతో సాస్కి ప్రాజెక్ట్



నిధులను మంజూరు చేయటం జరిగిందన్నారు. తన తాత పైడితల్లి నాయుడు గారిని ఆదర్శంగా తీసుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. 2004 ఎన్నికలలో అప్పటి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రమంతా వైయస్సార్ గాలి వీసినప్పటికీ ఎంపీగా తాతయ్య పైడితల్లి నాయుడు గెలుపొందటానికి నియోజకవర్గం ప్రజలే ముఖ్య కారణమన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు కావలసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అందించడం జరుగుతుందని, ప్రజలందరూ కూడా ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. అలాగే గ్రామ ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ భవనం కూడా నిర్మించడం జరిగిందన్నారు. గజపతినగరం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంవత్సరంలో పూర్తి చేయటంతో పాటు మంచి వైద్యులను ఏర్పాటు చేసి మెరుగైన చికిత్స అందించేలా చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న చిన్నారుల అందరిని కూడా తప్పనిసరిగా చదివించాలని, చదువు ద్వారానే మంచి భవిష్యత్తును పొందవచ్చని, చదువుకోవటం ద్వారా కుటుంబ జీవన విధానం మారుతుందని మంత్రి పిలుపునిచ్చారు. యువ నాయకులు నారా లోకేష్ గారు ఉద్యోగాల కల్పన కోసం అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావడం జరుగుతుందన్నారు. మెంటాడ, గజపతినగరం, పురిటిపెంట రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో అంగన్వాడి, పాఠశాల భవనం శిథిలావస్థకు చేరినట్లు గ్రామస్తులు మంత్రి కొండపల్లి దృష్టికి తీసుకువెళ్లగా వచ్చే సంవత్సరానికల్లా భవన నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. మర్రివలస స్టేజ్ దగ్గర విద్యార్థుల కోసం బస్సు ఆగేలా ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలలో ప్రజలకు మంచి చేస్తున్న కూటమి నాయకులను గెలిపించాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి కొండపల్లి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి మాట్లాడుతూ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాటలు చెప్పరని, చేతలు చేసి చూపిస్తారని అనడానికి నిదర్శనమే ఈ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేయటం అన్నారు. ఏఎంసీ చైర్మన్ పీవీవి గోపాల రాజు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని, కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. బిజెపి నాయకురాలు రెడ్డి పావని మాట్లాడుతూ దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు దక్కుతుందన్నారు. మంత్రి ఎంతో ముందు చూపుతో వంతెన నిర్మాణానికి చిన్నారులతో రిబ్బన్ కట్ చేపించారని భావితరాల వారి భవిష్యత్తుకు నాంది పలకటం సంతోషంగా ఉందన్నారు. మక్కువ శ్రీధర్ మాట్లాడుతూ గత ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న చిరకాల స్వప్నమైన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేయటం తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. పిఎసిఎస్ డైరెక్టర్ కుమార్ మాట్లాడుతూ రైతన్నల పంటల కోసం ఆంద్ర రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ కలయో, నిజమో తెలియటం లేదని, మర్రివలస గ్రామ రాకపోకల సౌలభ్యం కోసం వంతెన నిర్మాణం కలగానే మిగిలిపోతుందని అనుకున్నామని, వంతెన నిర్మాణంతో మా చిన్నారుల భవిష్యత్తులు మారడంతో పాటు, విద్య, వైద్యం కోసం రవాణా సదుపాయం వేగవంతంగా జరుగుతుందని ఆనంద భాష్పాలతో తెలిపారు. భక్తుల కోరిక నెరవేర్చిన దేవుడితో మా గ్రామ ప్రజలకు సమానమని మంత్రి కొండపల్లి నీ కొనియాడారు. కూటమి నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# రిటైర్డ్ ఉపాధ్యాయునికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సత్కారం



**విజయనగరం, సెప్టెంబర్ 6**
గజపతినగరం నియోజకవర్గం జామి మండలం చిల్లపాలెం మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కొల్లి రమణమ్మను రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సత్కరించారు. విజయనగరంలోని రమణమ్మ ఔ/శ్రీ రంధి అర్జున్ మహేశ్ స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా ఉత్సాహంగా శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి తోపాటు టిడిపి సీనియర్ నాయకులు కొండపల్లి కొండలరావు, గంట్యాడ టిడిపి మండల అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7వ తేదీ సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్ ల నిర్వహణ

- 1100 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు, స్థితి తెలుసుకోవచ్చు
- అధికారిక వెబ్‌సైట్ meekosam.ap.gov.in ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు, అర్జీ స్థితి తెలుసుకోవచ్చు



**ప్రచురణార్థం**

**గౌరవజిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లాలో ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలు**

గౌరవ **జిల్లా కలెక్టర్ డాక్టర్** జి. లక్ష్మీశ, ఐ.ఏ.ఎస్ **గారి ఆదేశాల మేరకు**, ప్రజలకు ఆధార్ సంబంధిత సేవలను సులభంగా, వేగవంతంగా అందించేందుకు ఎన్టీఆర్ జిల్లాలోని ఎంపిక చేయబడిన **స్వర్ణ గ్రామం మరియు స్వర్ణ వార్డు (SGSW) కార్యాలయాలతో పాటు** ఎంపిక చేయబడిన **ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో కూడా ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలు ది :08.09.2026 నుండి 11.09.2026 వరకు మరియు ది :21.09.2026 నుండి 25.09.2026 వరకు** నిర్వహించబడును.

ఈ ప్రత్యేక శిబిరాలలో**కొత్త ఆధార్ నమోదు, ఆధార్‌లో పేరు, చిరునామా, జనన తేదీ, మొబైల్ నంబర్, బయోమెట్రిక్ వివరాల నవీకరణ, పిల్లల బయోమెట్రిక్ అప్‌డేట్ (5 to 15, 15 & పైబడి సంవత్సరాలు), అలాగే ఇతర ఆధార్ సంబంధిత సవరణ సేవలు**అందించబడును .

**గౌరవజిల్లా** కలెక్టర్ గారు ఆధార్ సేవలను ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విద్యార్థులకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా పాఠశాలల్లో కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు.

అందువల్ల, ఆధార్ నమోదు లేదా ఆధార్ వివరాల నవీకరణ అవసరమున్న ప్రతి పౌరుడు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అందరకి విజ్ఞప్తి చేయడమైనది.

6/9/2
**స్థలం : విజయవాడ** | **జిల్లా కలెక్టర్ గారి తరపున**
**తేదీ : 06.09.2026.** | **జిల్లా స్వర్ణ గ్రామం /స్వర్ణ వార్డు అధికారి**

**ఏలూరు, సెప్టెంబర్, 6 :** ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఈనెల , 7వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయిలో యధావిధిగా లిపిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించ బడతాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ .ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి స్పష్టం చేశారు. (గ్రా+వా) సేవలను సెప్టెంబర్, 7వ తేదీ సోమవారం మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చన్నారు.అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్:ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు

# పోటీ పరీక్షల యువతకు ఇండియన్ ఎకానమీ పుస్తకం ఉపయోగం

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు**



**విజయనగరం, సెప్టెంబర్ 6,**
ప్రభుత్వ ఉద్యోగాల సాధన కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు 'ఇండియన్ ఎకానమీ పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రూప్–1, గ్రూప్–2తో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన అంశాలను సమగ్రంగా అందించేలా రూపొందించిన ఈ పుస్తకాన్ని ఆదివారం మంత్రి వారి కాంప్ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఆర్. ఎస్. రెడ్డి సంస్థ ఆధ్వర్యంలో రూపొందిన ఈ పుస్తకాన్ని ఆర్. ఎస్. రెడ్డి ప్రచురణ సంస్థ ప్రచురించింది. ఈ పుస్తక నమూనా ఆర్ఎస్ రెడ్డి ఇన్స్టిట్యూట్ వెబ్సైట్ మరియు యూట్యూబ్ లలో లభ్యమౌతుందని పుస్తక రచయిత ఆర్ఎస్ రెడ్డి తెలిపారు. పోటీ పరీక్షల దృష్ట్యా అవసరమైన సమాచారాన్ని ఒకే చోట అందించడంతో పాటు పునశ్చరణ, పరీక్షల సన్నద్ధతకు ఉపయోగపడేలా ఈ స్టడీ మెటీరియల్ ను రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లిశ్రీనివాస్ మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇటువంటి సమయంలో వారికి అవసరమైన అంశాలను సమగ్రంగా అందించే నాణ్యమైన అధ్యయన సామగ్రిని పుస్తక రూపంలో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయ మన్నారు. అభ్యర్థులు ఆయా అంశాలపై విస్తృత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వివిధ రంగాల్లోని ముఖ్యమైన అంశాలను పరీక్షల కోణంలో విశ్లేషిస్తూ అభ్యర్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పుస్తకాన్ని తీర్చిదిద్దారు.వేలాది మంది నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో వారికి ఉపయోగపడే విధంగా సమగ్ర స్టడీ మెటీరియల్ ను అందుబాటులోకి తీసుకురావడం మంచి ప్రయత్నమని మంత్రి ప్రశంసించారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పుస్తక రచయిత శ్రీ ఆర్ఎస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మక్కువ శ్రీధర్, డాక్టర్ వెలమల శ్రీనివాసరావు పాల్గొన్నారు

# రాజేశ్వరి జ్ఞాపకార్థం.. గిరిజన మహిళలకు చీరల పంపిణీ



**రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 6**

సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి చేయూత అందించాలనే ఉద్దేశంతో కత్తెరమల్ల రాజేశ్వరి జ్ఞాపకార్థం గిరిజన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. రామగుండం ఎన్టీపీసీ 1వ డివిజన్ పరిధిలోని పీకే రామయ్య కాలనీలో ఆదివారం కత్తెరమల్ల రాజేశ్వరి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ట్రస్ట్ చైర్మన్ రాజా లింగం చేతుల మీదుగా 70 మంది గిరిజన మహిళలకు చీరలను అందజేశారు. రాజేశ్వరి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆమె ఆశయాలను కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త వొళ్ళళ్ళ విశ్వనాథం, ఉప్పులేటి కుమార్ పాల్గొన్నారు.

# ఈ నెల 7న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**... జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ: సెప్టెంబర్ 6, 2026.**

జిల్లా ప్రజల సమస్యలకు వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనిలో భాగంగా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను సెప్టెంబర్ 7 సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించే సమయంలో పేరు, పూర్తి చిరునామా, మొబైల్ నంబర్‌తో పాటు సమస్యకు సంబంధించిన సమగ్ర వివరాలను స్పష్టంగా పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. సమస్యకు సంబంధించిన ఆధార పత్రాలు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లను అర్జీతో పాటు జతచేయాలని తెలిపారు. ఇప్పటికే ఇదే సమస్యపై గతంలో ఫిర్యాదు చేసిన వారు తమ పాత అర్జీ రశీదు/ఫిర్యాదు రసీదును వెంట తీసుకురావాలని సూచించారు. దీనివల్ల పాత ఫిర్యాదు వివరాలను పరిశీలించి, తదుపరి చర్యలను వేగంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ అర్జీల స్థితిగతులను సులభంగా తెలుసుకునేలా ప్రభుత్వం ఎస్ఎంఎస్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదు పరిష్కార



ప్రక్రియకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు వ్యక్తిగతంగా హాజరై అర్జీ సమర్పించలేని ప్రజలు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న 1100 టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్జీల స్వీకరణ ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు డివిజన్, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తమ ప్రాంతానికి సమీపంలోని సంబంధిత కార్యాలయాలను ప్రజలు సంప్రదించి సమస్యలను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆధార పత్రాలతో అర్జీలు సమర్పించడం ద్వారా వాటిని త్వరితగతిన పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు వీలుంటుందని తెలిపారు. ప్రజల నుంచి అందే ప్రతి అర్జీని సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# యువకుడిపై హెల్మెట్‌తో దాడి

**- దుండిగల్‌లో గుర్తుతెలియని వ్యక్తుల దుశ్చర్య**

**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 6**

గండి మైసమ్మ సిగ్నల్ దాటిన అనంతరం ఆల్కలి మెటల్స్ సమీపంలో ఓ యువకుడిపై గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు హెల్మెట్‌తో దాడి చేసిన ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. ఆర్‌కే ఎంటర్‌ప్రైజెస్‌లో పనిచేస్తున్న యువరాజ్ (25) మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, మరో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అతడిని వెంబడించారు. ఆల్కలి మెటల్స్ సమీపంలో యువరాజ్‌పై హెల్మెట్‌తో దాడి చేసి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాడికి గల కారణాలు, నిందితుల వివరాలను పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా సేకరిస్తున్నట్లు సమాచారం.

# ప్రకృతి ఆధారిత ఉత్పత్తులకు వేదికగా Natureling

**ముసాఫిబ్రల్ ఆధ్వర్యంలో నేచర్లింక్ స్టోర్ ప్రారంభం**







**విజయవాడ, సెప్టెంబర్ 6:**

ప్రకృతి అనుకూలమైన, పర్యావరణ హితమైన ఉత్పత్తులను ప్రజలకు అందించడంతో పాటు గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ముసాఫిబ్రల్ ( ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ' స్టోర్‌ను విజయవాడలో ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏపీ హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎం. వెంకటేశ్వర్లు గారు, ఏపీ టూరిజం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి నాయుడు గారు, జిల్లా టూరిజం అధికారి డా. కొల్లేటి రమేష్ గారు ముఖ్య అతిథులుగా హాజరైస్టోర్‌ను ప్రారంభించారు.అలాగే హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన శ్రీ శ్రీధర్ బాబు గారు, శ్రీ వెంకట్ రెడ్డి గారు, కృష్ణా హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి జ్యోతి గారు కార్యక్రమంలో పాల్గొని నేచర్లింక్‌కు తమ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏపీ హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎం. వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, ముసాఫిబ్రల్ మరియు వ్యవస్థాపకులు శ్రీ పి. శ్రీనివాసులు గారు, శ్రీమతి చి. ఆనందకుమారి గారు ప్రకృతి ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడం అభినందనీయమని అన్నారు. ముసాఫిబ్రల్, అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని, వారి ఉత్పత్తులను జాతీయ స్థాయితో పాటు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ చేసే దిశగా ప్రోత్సహించేందుకు సహకరిస్తామని తెలిపారు.ప్ర్యేకతఅ అనేది ప్రకృతి, సంప్రదాయం, సుస్థిర జీవన విధానాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చే ప్రత్యేకమైన బ్రాండ్. అరటి, వెదురు, వాటర్ హయసింత్, సిసల్, జనపనార (జూట్), కొబ్బరి వంటి సహజ ఫైబర్లతో తయారు చేసిన హ్యాండ్‌మేడ్ పేపర్, బుట్టలు, బ్యాగులు, మ్యాట్స్, రోప్స్, హ్యాండీక్రాఫ్ట్స్, గృహోపకరణాలు, సహజ ఫైబర్ ఉత్పత్తులు మరియు పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయ ఉత్పత్తులు ఇక్కడ అందుబాటులో ఉంటాయి.ప్రకృతి వనరులను వృథా చేయకుండా వాటిని విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా అరటి పంటలో మిగిలిపోయే కాండం, వ్యర్థ పదార్థాల నుంచి ఫైబర్‌ను సేకరించి వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా రైతులకు, గ్రామీణ మహిళలకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించేందుకు సంస్థ కృషి చేస్తోంది.ముసాఫిబ్రల్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సహజ ఫైబర్ ఆధారిత ఉత్పత్తుల తయారీలో శిక్షణ అందిస్తూ, వారి నైపుణ్యాలను ఉపాధి అవకాశాలుగా మార్చేందుకు కృషి చేస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా మహిళా సాధికారతతో పాటు స్థానిక వనరులు -- స్థానిక నైపుణ్యాలు -- ప్రపంచ మార్కెట్ అనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.భవిష్యత్తులో ఉత్పత్తులను మరింత విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, భారతీయ సహజ ఫైబర్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు తీసుకురావడమే తమ లక్ష్యమని సంస్థ వ్యవస్థాపకులు తెలిపారు."ప్రకృతితో అనుసంధానం... సంప్రదాయంతో సృష్టి... గ్రామీణ మహిళలతో సాధికారత... ప్రపంచ మార్కెట్‌కు సహజ ఉత్పత్తులు" అనే ఆలోచనతో ముందుకు సాగుతోంది.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

**-రెండు రోజుల ప్రత్యేక తనిఖీల్లో 341 మందిపై కేసులు**

**282 మంది ద్విచక్ర వాహనదారులు.. 300కు పైగా BACÔ 9 మంది పట్టుబాటు**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 6**

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రహదారి భద్రతకు ముప్పుగా మారుతున్న వారిపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. సెప్టెంబర్ 4, 5 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 341 మంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.పట్టుబడిన వారిలో 282 మంది ద్విచక్ర వాహనదారులు, 27 మంది ఆటో డ్రైవర్లు, 32 మంది కార్లు తదితర నాలుగు చక్రాల వాహనాల డ్రైవర్లు ఉన్నారు.

**ఆల్కహాల్ మోతాదులోనూ భారీగా..**

పట్టుబడిన వాహనదారులకు నిర్వహించిన పరీక్షల్లో రక్తంలో ఆల్కహాల్ మోతాదు ఆధారంగా కేసులు నమోదు చేశారు. 51--100 ఎమ్జ్/100ఎశ్రీ పరిధిలో అత్యధికంగా 148 కేసులు నమోదయ్యాయి. 30--50 ఎమ్జ్ పరిధిలో 69, 101--150 ఎమ్జ్ పరిధిలో 66, 151--200 ఎమ్జ్ పరిధిలో 23, 201--250 ఎమ్జ్ పరిధిలో 15, 251--300 ఎమ్జ్ పరిధిలో 11 కేసులు నమోదయ్యాయి. 300 ఎమ్జ్/100ఎశ్రీ కంటే ఎక్కువ ఆల్కహాల్ ఉన్న 9 మంది కూడా పట్టుబడ్డారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై జీరో టాలరెన్స్ విధానంతో చర్యలు కొనసాగుతాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు

# ప్రయాణికులకు గుడ్ న్యూస్ - మెట్రో- ఆర్టీసీ ప్రయాణానికి ఉమ్మడి పాస్

**: హైదరాబాద్** నగరంలో మెట్రో రైల్, ఆర్టీసీ బస్సు ప్రయాణానికి ఉమ్మడి పాస్?ను వెంటనే ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా నెలవారీ, రోజువారీ పాస్ లను జారీ చేయడానికి ఏర్పాట్లు చేయాలని మెట్రో, ఆర్టీసీ అధికారులకు స్పష్టం చేశారు. బేగంపేట్ మెట్రో రైల్ భవన్?లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇవాళ హెచ్ఎంఆర్ఎల్, టీజీఎస్ఆర్టీసీ, విద్యుత్ శాఖ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.విస్తరణ పనులు వేగవంతం చేయాలి : హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, మెట్రో అదనపు ఎండీ అజిత్ రెడ్డి, జాయింట్ ఎండీ శివేంద్ర ప్రతాప్ ఇప్పటి వరకు హైదరాబాద్ మెట్రో మొదటి, రెండవ దశల్లో చేపట్టిన వివిధ చర్యలను సీఎస్?కు వివరించారు. పాతనగరంలో (ఓల్డ్ సిటీ) 7.5 కిలోమీటర్ల మెట్రో కారిడార్ కోసం రోడ్ విస్తరణ పనుల తాజా స్థితిగతులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. జనరల్ కన్సల్టెన్సీ నియామకానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ ప్రస్తుత స్థితిని అధికారులు వివరించారు. విస్తరణ పనులు వేగవంతం చేయాలని, త్వరితగతిన మెట్రో పనులు ప్రారంభం కావాలని సీఎస్ ఆదేశించారు.వెంటనే పాస్?ల విధానాన్ని అమలు చేయాలి : అనంతరం సీఎస్ సంజయ్ జాజు బేగంపేట్ నుంచి పారడైజ్ వరకు మెట్రో రైల్?లో ప్రయాణించారు. ఆయనతో



పాటు ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ అజిత్ రెడ్డి కూడా ప్రయాణం చేశారు. స్టేషన్లలో వాణిజ్య సముదాయాలను, పార్కింగ్ స్థలాలను అయన పరిశీలించి, వాటిని మరింత అభివృద్ధి చేయడానికి తగు సూచనలు చేశారు. ప్రయాణికులకు అందుతున్న సేవలను పరిశీలించారు. మెట్రో ఆర్టీసీ ప్రయాణికులకు ఉమ్మడి పాస్ జారీ చేయడానికి సాంకేతికపరంగా సిద్ధంగా ఉన్నామని ఆదేశించిన తక్షణమే అమలు చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎల్ అండ్ టీ, హైదరాబాద్ మెట్రో రైల్, ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ఉమ్మడి చార్జీలను త్వరితగతిన ఖరారు చేసి వెంటనే పాస్?ల విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు.ఎలివేటెడ్ కారిడార్లను పరిశీలించిన సీఎస్ : ప్యారడైజ్ జంక్షన్ వద్ద ఉన్న ఎలివేటెడ్ కారిడార్, ఓఆర్ఆర్ జంక్షన్ వరకు ఎన్?హెచ్?-1 (రాజీవ్ రహదారి)పై ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్?లు అందుబాటులోకి వస్తే ప్యారడైజ్, సికింద్రాబాద్, బొల్లారం, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, శామీర్‌పేట్ తదితర ప్రాంతాల మధ్య రవాణా కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని సంజయ్ జాజు పేర్కొన్నారు. ఉత్తర హైదరాబాద్ ప్రాంతం నుంచి ఓఆర్ఆర్?కు వేగవంతమైన అనుసంధానం ఏర్పడటంతో పాటు, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఈ కారిడార్లు దోహదపడతాయన్నారు. ప్యారడైజ్ జంక్షన్ వద్ద ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్లను సీఎస్ పరిశీలించారు. సర్ఫరాజ్ అహ్మద్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రతిపాదిత కారిడార్ల అలైన్‌మెంట్, కనెక్టివిటీ, భూసేకరణ, మౌలిక వసతుల అవసరాలను ఆయన పరిశీలించారు.కారిడార్‌లను సమగ్రంగా అభివృద్ధి చేయాలి : ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫార్మ్ రోడ్ వరకు ఎన్?హెచ్?-44పై, ప్యారడైజ్ నుంచి బొల్లారం, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, శామీర్‌పేట్ మీదుగా ఓ.ఆర్.ఆర్ జంక్షన్ వరకు ఎన్?హెచ్?-1 (రాజీవ్ రహదారి)పై ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్‌లకు సంబంధించిన ప్రణాళికలను అధికారులు సంజయ్ జాజుకు వివరించారు. ప్రత్యేకించి సికింద్రాబాద్--బొల్లారం--శామీర్‌పేట్ మార్గంలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కారిడార్‌లను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సీఎస్ అధికారులకు స్పష్టం చేశారు.

# రైతన్నలకు మెరుగైన సేవలు అందించాలి

**- మీసాల బాబాయ్ పేరు నిలబెట్టాలి**

**- ఎత్తిపోతల పథకం చైర్మన్గా అంజి మూర్తి**

**చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్**

**ఏలూరు జిల్లా, కామవరపుకోట, సెప్టెంబర్ 6,**

శ్రీ గంటా హనుమంతరావు ఎర్ర కాలవ ఎత్తిపోతల పథకం ద్వారా రైతన్నలకు మెరుగైన సేవలు అందించాలని సంఘ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కంఠమనేని అంజి మూర్తికి చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సూచించారు. ఎత్తిపోతల పథకం చైర్మన్గా వ్యవహరించే కంటమనేని సత్యనారాయణ (మీసాల బాబాయ్) ఇటీవల కాలంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో సంఘ ఉపాధ్యక్షులు మానుకొండ దేవసుతుడు అధ్యక్షతన ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశాల మేరకు సమావేశమై సంఘ పరిధిలోని కంఠమనేని వారి గూడెం గ్రామానికి చెందిన కంఠమనేని అంజి మూర్తిని ఏకగ్రీవంగా చైర్మన్గా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ బాధ్యతలు చేపట్టిన అంజి మూర్తి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే రోషన్ కుమారును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ సంఘ పరిధిలో మీసాల బాబాయి పేరుకు దీటుగా పనిచేయడంతో పాటు, రైతన్నలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. చైర్మన్‌గా ఎన్నికైన అంజి మూర్తిని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణతో పాటు మండల టీడీపీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు ఘంటా మాధవరావు, రేగుంట సురేష్, గోరింక దాసు, బేతిన వెంకట్రావు, ఘంటా సత్యంబాబు, కొండూరి రాజా, ఎత్తిపోతల పథకం డైరెక్టర్లు, కూటమి నాయకులు అభినందించారు.

# రసమయి వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం

### శంకరపట్నంలో రసమయి దిష్టిబొమ్మ దగ్ధం



**మానకొండూరు :**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో బాలకిషన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలచే ఎన్నికైన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తి నుంచి వచ్చిన రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే ను పరుష పదజాలంతో అవమానించేలా మాట్లాడడం సరికాదని, అలా మాట్లాడడం సంస్కారమనిపి ంచుకోదని ఆయన పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాలే తప్ప వ్యక్తిగత విమర్శలకు దిగడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనారసమయి తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి గట్టు తిరుపతి, ప్యాక్స్ చైర్మన్లు గోపగోని బసవయ్య గౌడ్, కీసర సంపత్, గాజుల మహేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పార్టీ నాయకులు ఉప్పుగల్ల మల్లారెడ్డి, ఊకంటి మధుకర్, గొట్టె మధు, కోరెం రాజిరెడ్డి,చింతిరెడ్డి పద్మ, కవ్వ పద్మ,సదానందం, రాయిని రమేష్, షారుక్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం!




తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం పది గంటలకు ఉభయసభలు మొదలవుతాయి. ఇప్పటికే సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసు యంత్రాంగంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేట్లు చర్యలు తీసుకుంది.రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం : ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు ఉన్నాయి . ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఉద్యోగుల సమస్యలు, సాగునీరు, రైతు సమస్యలు వంటి అంశాలను సభలో ప్రస్తావించేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం కూడా ప్రతిపక్షాల ప్రశ్నలకు దీటుగా సమాధానం ఇచ్చేందుకు చర్చకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, హామీల అమలు, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. దీంతో రేపటి నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం ఉందని అధికారం పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కొత్త బిల్లుల ఆమోదం : ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉండే అవకాశం ఉంది.అధికారులకు ఆదేశాలు జారీ : అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు.సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి? ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని కొత్త బిల్లుల ఆమోదం : ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉండే అవకాశం ఉంది.అధికారులకు ఆదేశాలు జారీ : అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు.సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి? ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.డేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్‌ను మరింత బలోపేతం చేయాలి

### - రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో దిశానిర్దేశం

**హైదరాబాద్:**
టీపీసీసీ ఎస్సీ సెల్‌ను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేసి, దళితుల సమస్యల పరిష్కారానికి చురుకైన వేదికగా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లో ఆదివారం టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు.టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎస్సీ సెల్ జాతీయ నాయకులు కొప్పుల రాజు, జాతీయ కోఆర్డినేటర్ సిద్ధార్థ్ హితంబ్రే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ సెల్ కార్యకలాపాలు, పార్టీ సంస్థాగత బలోపేతం, దళితుల సమస్యలపై పార్టీ తరఫున చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర



అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఎస్సీ సెల్‌ను క్రియాశీలం చేస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా కార్యాచరణ రూపొందించాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు.గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. దళితుల హక్కులు, రాజ్యాంగ విలువలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని దిశానిర్దేశం చేశారు. .కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# గన్నేరువరంలో రసమయి దిష్టిబొమ్మ దహనం

**మానకొండూర్** :మానకొండూర్ ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే రసమయి అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ గన్నేరువరం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రసమయి దిష్టిబొమ్మను దహనం చేశారు. రసమయి డౌన్ డౌన్ ఆయనకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సునిల్, ఎస్సీ సెల్ నేతలు అలవాల కోటి, మాతంగి అనిల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బిచ్చమెత్తిన చరిత్ర రసమయిదే తప్ప కవ్వంపల్లిది కాదని వారు స్పష్టం చేశారు. పెండ ఎత్తుకెళ్లిన చరిత్ర కూడా రసమయికి ఉందని ఆరోపించారు. ఎమ్మెల్యే దంపతుల ఉదాహరణ, ఔదార్యాన్ని ప్రశ్నించే అర్హత రసమయికి లేదని వారు స్పష్టం చేశారు. ఇకనుంచి ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు చేసినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా ఊర్కో బోమని , ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కటకం తిరుపతి,పార్టీ నాయకులు అనంతరెడ్డి, శ్రీధర్ రెడ్డి,



విజేందర్, రాపోలు నవీన్, అనిల్ బొల్లి రవీందర్, ప్రదీప్, పరశు రాం, జీవన్, మల్లేష్ గౌడ్,నరేష్ సంపత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో రసమయి బొమ్మతో శవ యాత్ర

### - దిష్టిబొమ్మ దహనం

**మానకొండూర్ :** ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే రసమయ బాలకిషన్ అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండల కేంద్రంలో రసమయి బొమ్మతో శవయాత్రను నిర్వహించారు. అనంతరం రాజీవ్ రహదారిపై రసమయి దిష్టిబొమ్మను దహనం చేసి, ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ మాట్లాడుతూ మానకొండూరు ఎమ్మెల్యేపై రసమయి చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమన్నారు.వంకర బుద్ధిగల రసమయి ప్రతిదాన్ని వంకరగానే ఆలోచిస్తూ వక్రీకరణలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ పేదలకు వైద్య సహాయం అందించాలని ఉదాత్తమైన ఆలోచనతో వైద్య శిబిరం నిర్వహిస్తే ఆ శిబిరం పై కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా రసమయి తన నీచ బుద్ధిని చాటుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఉపాధ్యాయ కొలువు వెలగబెట్టిన రసమయికి ఆయన తల్లిదండ్రులు నేర్పించిన సంస్కారం ఇదేనా అని రమేష్ సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా రసమయి తీరు మార్చుకోవాలని, లేనిపక్షంలో చెప్పులు, చీపుర్లతో బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా



ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, నుస్తులాపూర్, పోరండ్ల ప్యాక్స్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, బుదారపు శ్రీనివాస్, కొండలరావు, కొత్త తిరుపతిరెడ్డి, గొట్టముక్కల సంపత్ రెడ్డి,చింతల లక్ష్మారెడ్డి, పొన్నాల సంపత్, బిళ్ల సంతోష్, అసోద శ్రీనివాస్,పోలు రాము, రమేష్, ఎలక రాజు, రెడ్డిగాని రాజు, రాములు యాదవ్, పోతుగంటి శ్రీనివాస్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# రసమయి అనుచిత వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్

### ●మానకొండూర్ లో ధర్నా,రాస్తారోకో
### ●రసమయి దిష్టి బొమ్మ దహనం

**మానకొండూర్** :మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ ఆదివారం మాన కొండూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రసమయి దిష్టిబొమ్మను దహనం చేశారు. రాస్తారోకో వల్ల రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి దీంతో పోలీసులు జోక్యం చేసుకొని వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.
ధర్నానంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యువ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం అశోక్, ఎస్టీ సెల్ నాయకుడు రేవెల్లి రాజలింగం మాట్లాడుతూ రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై రాజకీయ విమర్శలు చేయకుండా ఆయనపైన,ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఎమ్మెల్యే స్వగ్రామం పచ్చునూరులో అక్రమంగా 20 ఎకరాల భూమి సంపాదించి వాటిలో ఫామ్ హౌస్ కడుతున్నారని రసమయి చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని వారు పేర్కొన్నారు. రసమయి బాలకిషన్ రాజకీయాల్లోకి రాకముందే 2006లో 14 ఎకరాల భూమి కలిగి ఉన్నారని వారు చెప్పారు. గ్రామంలో




ప్రభుత్వ భూములు గాని ఇతరుల భూములను గాని ఇంచు మాత్రం కూడా ఆయన కబ్జాకు పాల్పడలేదని వారు స్పష్టం చేశారు. పచ్చునూరు భూములపై చేసిన ఆరోపణలు నిరూపించగలిగితే ఆ భూములను రసమయికి ధారాదత్తం చేస్తామని వారు స్పష్టం చేశారు. వాస్తవానికి అక్కడ ఎమ్మెల్యే సొంత ఖర్చుతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు పడుకుంటే ఫార్మ్ హౌస్ గా చిత్రీకరించి దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. అలాగే 350 కోట్లతో మెడికల్ కాలేజీ నడుపుతున్నాడని చేసిన ఆరోపణలు కూడా పూర్తిగా అవాస్తవమని వారు పేర్కొన్నారు. నిరూపిస్తే రసమయికి ఆ మెడికల్ కాలేజీని అతని పేరిట రాసిస్తానని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేసిన ప్రకటనను వారు ఈ సందర్భంగా ఉటంకించారు. అధికారం కోల్పోయాక రసమయి పిచ్చోడిగా మారి అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారని వారు విమర్శించారు. ఇకముందు ఎమ్మెల్యే కుటుంబం జోలికి వస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. చెరువుల్లోకి కొత్తనీరు వచ్చినపుడు గోండ్రి కప్పలు అరుస్తున్న మాదిరిగా రసమయి పిచ్చి పిచ్చిగా అరుస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. గోచి గొంగడి వేసుకుని అడుక్కున్న చరిత్రను మరిచిపోయి రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని అడుకుంటున్నారంటూ ఆరోపణ చేయడాన్ని వారు తప్పుపట్టారు. ఆరోపణలు చేసేముందు వాస్తవ పరిస్థితులను నిర్ధారించుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికైనా రసమయి తన తీరు మార్చుకోవాలని లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, ప్యాక్స్ రెంటాల లక్ష్మారెడ్డి, చైర్మన్లు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మద్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, బుర్ర శ్రీధర్, మ్యాడ తిరుపతి రెడ్డి, రామడుగు హరీష్, ఎన్ బాపురావు,గొల్లెన కొమురయ్య, గుడాల మహేందర్ , బందెల మహేందర్,కనకం కుమార్, కె శ్రీనివాస్, కోండ్ర సురేష్ ,సంపత్,చంద్రాకర్,మొగిలి,అంజిరెడ్డి,సాయిరి దేవయ్య, తమిశెట్టి రాజేష్,దూలం వీరస్వామి, అంకూస్,వరహాలచారి,ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# ముంబై ఇండియన్స్ సంచలన నిర్ణయం.. హార్దిక్ పాండ్యా సహా 8 మందికి గుడ్‌బై..?



2020లో చివరిసారిగా ఐపీఎల్ టైటిల్ గెలిచిన ముంబయి ఇండియన్స్ ఆ తర్వాతి ఆరు సీజన్లలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం, 2026 సీజన్‌లో ముంబై తొమ్మిదో స్థానంలో నిలిచింది. దీంతో వచ్చే సీజన్‌కు ముందు జట్టును పునర్నిర్మించే ఆలోచనలో ఫ్రాంచైజీ ఉండొచ్చనే అంచనాలు పెరిగాయి. ఐపీఎల్ 2027 రిటెన్షన్ జాబితా ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అయినా కోర్ ఆటగాళ్లలో కొందరిని కొనసాగించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, తిలక్ వర్మతో పాటు రియాన్ రికెల్టన్, విల్ జాక్స్, నామన్ ధీర్, కార్బిన్ బోష్, మిచెల్ సాంట్నర్, అల్లా గజన్‌ఫర్ పేర్లు రిటెన్షన్ రేసులో ఉన్నట్లు సమాచారం.హార్దిక్ పాండ్యా విషయంలో ఏం జరగొచ్చు?హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపైనే ఇప్పుడు పెద్ద చర్చ జరుగుతోంది. 2024 నుంచి ముంబై కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న హార్దిక్ వచ్చే సీజన్‌లో మరో ఫ్రాంచైజీకి వెళ్లే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. ఆయనను ట్రేడ్ చేయడం లేదా నేరుగా విడుదల చేయడం జరిగే ప్రస్తావిస్తున్నారు.ఎక్కువమంది చదివినది: 59 ఫోర్లు, 1 సిక్స్.. ఒకే ఇన్నింగ్స్‌లో 451 పరుగులతో బీభత్సం.. ప్రపంచ రికార్డ్‌నే షేక్ చేసిన దిగ్గజాలు..!ఒకే ఇన్నింగ్స్‌లో 451 పరుగులు.. ప్రపంచ రికార్డ్‌నే షేక్ చేశారుగాహార్దిక్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ ముందంజలో ట్రెంట్ బౌల్ట్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, రాబిన్ మింజ్, దానిష్ మాలేవార్ పేర్లు కూడా విడుదలయ్యే ఆటగాళ్ల జాబితాలో వినిపిస్తున్నాయి.ఈ మార్పులతో వేలానికి ముందు ముంబై పర్స్ విలువ పెంచుకోవాలని చూస్తున్నట్లు అంచనా. తద్వారా అవసరమైన స్థానాల్లో కొత్త ఆటగాళ్లను తీసుకునే అవకాశం ఉంటుంది.ముంబయి ఇండియన్స్ రిటెన్షన్ లిస్ట్ ఇంకా అధికారికంగా రాలేదు. అయినా హార్దిక్ పాండ్యా సహా ఎనిమిది మంది విడుదలయ్యే అవకాశాలపై వస్తున్న గ్స్, లక్నో సూపర్ జెయింట్స్ కూడా ఆసక్తి చూపే జట్లుగా పేర్కొంటున్నారు. అయితే తుది నిర్ణయం ఫ్రాంచైజీల అధికారిక ప్రకటనల తర్వాతే స్పష్టమవుతుంది.మరో ఏడుగురిపైనా వేటు?హార్దిక్‌తో పాటు క్వింటన్ డి కాక్, ట్రెంట్ బౌల్ట్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, రాబిన్ మింజ్, దానిష్ మాలేవార్ పేర్లు కూడా విడుదలయ్యే ఆటగాళ్ల జాబితాలో వినిపిస్తున్నాయి.ఈ మార్పులతో వేలానికి ముందు ముంబై పర్స్ విలువ పెంచుకోవాలని చూస్తున్నట్లు అంచనా. తద్వారా అవసరమైన స్థానాల్లో కొత్త ఆటగాళ్లను తీసుకునే అవకాశం ఉంటుంది.ముంబయి ఇండియన్స్ రిటెన్షన్ లిస్ట్ ఇంకా అధికారికంగా రాలేదు. అయినా హార్దిక్ పాండ్యా సహా ఎనిమిది మంది విడుదలయ్యే అవకాశాలపై వస్తున్న అంచనాలు నిజమైతే.. ఐపీఎల్ 2027 (ఖ్రా 2027)కి ముందు ముంబై జట్టు రూపమే

# భారత్ చేతిలో ఘోర పరాభవం



.. పాకిస్థాన్ మహిళల జట్టు చరిత్రలోనే చెత్త రికార్డు దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో శనివారం జరిగిన మహిళల ఆసియా కప్ 2026 గ్రూప్-ఎ మ్యాచ్‌లో భారత బౌలర్లు చారిత్రక విజయాన్ని నమోదు చేశారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను కేవలం 55 పరుగులకే కుప్పకూల్చి, తమ ఆధిపత్యాన్ని సగర్వంగా చాటుకున్నారు. మహిళల ఆసియా కప్ తొమ్మిదో మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు తీవ్ర నిరాశపరిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆ జట్టు భారత కచ్చితమైన బౌలింగ్ దాటికి తాళలేక 18.1 ఓవర్లలో 55 పరుగులకే ఆలౌట్ అయింది. అంతర్జాతీయ టీ20 క్రికెట్ చరిత్రలోనే పాకిస్థాన్ మహిళల జట్టుకు ఇదే అత్యంత తక్కువ స్కోరు కావడం గమనార్హం. గతంలో 2024 టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌పై చేసిన 56 పరుగుల రికార్డును అధిగమించి, ఈ మ్యాచ్ ద్వారా సరికొత్త చేదు జ్ఞాపకాన్ని మూటగట్టుకుంది.ఇన్నింగ్స్ ఆరంభంలో పాకిస్థాన్ ఓపెనర్లు వికెట్ నష్టపోకుండా మొదటి నాలుగు ఓవర్లలో 23 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు. అయితే తొలి ఓవర్ బౌలింగ్‌కు వచ్చిన భారత స్టార్ ఆల్‌రౌండర్ షెఫాలీ వర్మ వెంటనే వికెట్ తీసి విచ్ఛిన్నానికి నాంది పలికింది. పవర్‌ప్లే ముగిసే సమయానికి పాకిస్థాన్ 23/0 నుంచి 29/3 వికెట్లు కోల్పోయి తీవ్ర ఒత్తిడిలో పడింది. అక్కడి నుంచి భారత స్పిన్ విభాగానికి తిరుగులేకుండా పోయింది.పవర్‌ప్లే తర్వాత భారత స్పిన్నర్లు దీప్తి శర్మ, ప్రేమా రావత్, శ్రీ చరణి మైదానంలో వికెట్ల పండగ చేసుకున్నారు. వీరి ధాటికి పాకిస్థాన్ స్కోరు 27/0 నుంచి ఒక్కసారిగా 35/6కి పడిపోయింది. ఉమ్మా-ఎ-హానీ, ఐమన్ ఫాతిమా కొంతసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ, ఒక రనౌట్ రూపంలో వారి పోరాటం ముగిసింది. ఆఖరి వరుస బ్యాటర్లు కూడా క్యూ కట్టడంతో పాక్ ఇన్నింగ్స్ 55 పరుగుల వద్దే ముగిసింది.భారత్‌పై నమోదైన ఐదో అత్యల్ప స్కోరుపాకిస్థాన్ నమోదు చేసిన 55 పరుగుల స్కోరు వారికి ఆల్-టైమ్ లోయెస్ట్ కాగా, భారత మహిళల జట్టుపై ప్రత్యర్థులు చేసిన ఐదో అత్యల్ప స్కోరుగా నిలిచింది. ఈ జాబితాలో 2018లో క?చిలాలంపూర్‌లో భారత్‌పై 27 పరుగులకే ఆలౌట్ అయిన మలేషియా అగ్రస్థానంలో ఉండగా, థాయిలాండ్ (37 పరుగులు), బంగ్లాదేశ్ (51, 54 పరుగులు) తదుపరి స్థానాల్లో ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో థాయిలాండ్‌పై విజయం సాధించి ఆసియా కప్‌లోకి అడుగుపెట్టిన పాకిస్థాన్‌కు, భారత్ చేతిలో ఎదురైన ఈ ఘోర పరాభవం కోలుకోలేని దెబ్బగా మారింది.

# కప్ టీమిండియా గెలిచినా.. పట్టుకెళ్లేది మాత్రం పాకిస్థానోడే! ఎందుకిలా..?




ఉమెన్స్ ఆసియా కప్ 2026 తుది దశకు చేరుకుంటున్న నేపథ్యంలో క్రికెట్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలోని భారత మహిళల జట్టు వరుస విజయాలతో దూసుకెళ్తోంది. లీగ్ దశలోనే మూడు విజయాలు నమోదు చేసి సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్న టీమిండియా.. ప్రస్తుతం టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా కనిపిస్తోంది. అయితే ఆటతో పాటు సెప్టెంబర్ 13న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనున్న ట్రోఫీ ప్రదానోత్సవంపైనా ఆసక్తి పెరుగుతోంది.ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఫైనల్‌కు ముఖ్య అతిథిగా హాజరై విజేత జట్టుకు ట్రోఫీ అందించే అవకాశం ఉందన్న వార్తలు ఈ చర్చకు కారణమయ్యాయి. ఒకవేళ భారత మహిళల జట్టు ఫైనల్‌కు చేరుకుని టైటిల్ సాధిస్తే.. నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ స్వీకరిస్తుందా లేదా అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఈ సందేహాలకు గత ఏడాది జరిగిన పురుషుల టీ20 ఆసియా కప్ పరిణామాలే నేపథ్యంగా నిలిచాయి. ఫైనల్లో పాకిస్థాన్‌పై విజయం సాధించిన సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు టైటిల్ గెలుచుకుంది. అయితే ఆ సమయంలో నఖ్వీ చేతుల మీదుగా విజేత ట్రోఫీ, పతకాలు స్వీకరించేందుకు భారత జట్టు నిరాకరించింది. ఆటగాళ్లు వ్యక్తిగత అవార్డులు మాత్రమే తీసుకుని, ప్రధాన ట్రోఫీ ప్రదాన కార్యక్రమానికి దూరంగా ఉన్నారు.ఈ పరిణామంతో నఖ్వీ ట్రోఫీని తీసుకుని స్టేడియం నుంచి వెళ్లిపోయారు. అనంతరం ఆ ట్రోఫీని తిరిగి పొందేందుకు బీసీసీఐ ప్రయత్నించినప్పటికీ, అది ఏసీసీ వద్దే ఉందన్న సమాచారం వెలువడింది. ఇప్పుడు మహిళల టోర్నీలో భారత్ ఫైనల్ చేరితే ఇదే తరహా పరిస్థితి మరోసారి ఎదురవుతుందా అనే చర్చ మొదలైంది. అయితే ప్రస్తుతం భారత మహిళల జట్టు ఇంకా ఫైనల్ బెర్త్‌ను అధికారికంగా ఖరారు చేసుకోలేదు. ఒకవేళ టైటిల్ పోరులో విజయం సాధిస్తే.. ట్రోఫీ ప్రదానోత్సవంలో భారత ఆటగాళ్లు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ అంశంపై అధికారికంగా భారత జట్టు లేదా బీసీసీఐ నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడలేదు.

# ఎంత జీతం ఉంటే బ్యాంకులు ఈజీగా పర్సనల్ లోన్స్ ఇస్తాయి..? ఈ రూల్స్ గురించి తెలుసుకోండి..




అత్యవసర ఆర్థిక అవసరాలు ఏర్పడినప్పుడు అందరికీ టక్కున గుర్తొచ్చేది పర్సనల్ లోన్. ఎలాంటి ఆస్తులు లేదా పూచీకత్తు సమర్పించాల్సిన అవసరం లేకపోవడంతో లోన్ తీసుకునేవారి సంఖ్య ఎక్కువైంది. అయితే దరఖాస్తు చేసిన వెంటనే బ్యాంకులు అంత ఈజీగా రుణాలు మంజూరు చేయవు. ముఖ్యంగా రికవరీకి ఎలాంటి హామీ ఉండదు కాబట్టి దరఖాస్తుదారుడి తిరిగి చెల్లించే సామర్థ్యంపై బ్యాంకులు కఠినమైన తనిఖీలు నిర్వహిస్తాయి. క్రెడిట్ స్కోర్, వయస్సు, ఉద్యోగ స్థిరత్వంతో పాటు ప్రధానంగా కనీస నెలవారీ ఆదాయం, డెట్ టు ఇన్‌కమ్ రేషియోను బ్యాంకులు ప్రామాణికంగా తీసుకుంటాయి.అసలు ఐ× నిష్పత్తి అంటే ఏమిటి? ఇది ఎందుకు కీలకం?వ్యక్తిగత రుణం మంజూరు ప్రక్రియలో రుణ-ఆదాయ నిష్పత్తి అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది. ఒక వ్యక్తి సంపాదిస్తున్న నెలవారీ ఆదాయంలో ఇప్పటికే ఉన్న పాత రుణాల జువీ×లు చెల్లించడానికి ఎంత శాతం వెళ్తోందో లెక్కించే విధానమే ఈ ఐ×. ఉదాహరణకు.. ఒక వ్యక్తి నెలవారీ జీతం రూ.50,000 ఉండి, అతను ఇప్పటికే ఉన్న రుణాల కోసం నెలకు రూ.12,500 ఈఎంఐ చెల్లిస్తుంటే, అతని ఐ× నిష్పత్తి 25శాతంగా లెక్కించబడుతుంది. సాధారణంగా ఐ× నిష్పత్తి 35శాతం లేదా అంతకంటే తక్కువ ఉంటే బ్యాంకులు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే లోన్ మంజూరు చేస్తాయి. 40 నుంచి 45శాతం ఐ× ఉంటేలి కొన్ని బ్యాంకులు రుణం ఇచ్చేందుకు అంగీకరించినా.. కో-అప్లికెంట్ లేదా గ్యారెంటర్‌ను పెట్టాలని కోరడం, లోన్ మొత్తం తగ్గించడం లేదా కాలపరిమితిని పెంచడం వంటి కఠిన షరతులు విధిస్తాయి.ప్రముఖ బ్యాంకుల్లో కనీస ఆదాయ పరిమితులుపర్సనల్ లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి వివిధ బ్యాంకులు నిర్దేశించిన కనీస నెలవారీ జీత ప్రమాణాలు ఇలా ఉన్నాయి.హెచ్‌డీఎఫ్‌సీ బపరిగణనలోకి తీసుకుంటారు.యాక్సిస్ బ్యాంకులో ఇప్పటికే ఖాతా ఉన్నవారికి కనీస పరిమితి రూ.15,000. కొత్త కస్టమర్లకు అయితే కనీసం రూ.25,000 ఉండాలి.కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రస్తుత కస్టమర్లకు రూ.25,000, ఇతర బ్యాంక్ ఖాతాదారులకు రూ.30,000. అదే కోటక్ ఉద్యోగులైతే రూ.20,000 కనీస జీతం ఉండాలి.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రభుత్వ, రక్షణ రంగ ఉద్యోగులకు కనీస వేతనం రూ.20,000. కార్పొరేట్ ఉద్యోగులకు కనీస జీత పరిమితి రూ.25,000 గా నిర్ణయించారు.కేవలం అధిక జీతం ఉండటమే కాకుండా, గతంలో తీసుకున్న ఈఎంఐల భారం తక్కువగా ఉన్నప్పుడే ఎక్కువ మొత్తం పర్సనల్ లోన్ తక్కువ వడ్డీకే లభించే అవకాశం ఉంటుంది. అందుకే లోన్ కోసం అప్లై చేసేముందే మీ సిబిల్ స్కోర్, నెలవారీ ఈఎంఐల శాతాన్ని ఒకసారి సరిచూసుకోవడం మంచిది.

# కేవలం రూ.50 వేలు ఖర్చు పెడితే చాలు నెలకు రూ.60 వేల సంపాదన.



వ్యాపారం అంటే లక్షలు, కోట్లతో కూడుకున్న పని అని చాలామంది పొరపాటు పడుతుంటారు. మీరు బిజినెస్ స్టార్ట్ చేయాలంటే లక్షలు, కోట్లు అవసరం లేదు. తక్కువ పెట్టుబడితో మొదలుపెట్టగలిగే వ్యాపారాలు చాలానే ఉన్నాయి. మీ దగ్గర రూ.50 వేలు ఉన్నా మంచి వ్యాపారం ప్రారంభించి అధిక ఆదాయం పొందవచ్చు. సరైన ప్లానింగ్ తెలివి, హార్డ్ వర్క్ చేసే తత్వం ఉంటే బాగా డబ్బులు సంపాదించవచ్చు. బిజినెస్ స్టార్ట్ చేసిన తక్కువ సమయంలోనే డబ్బులు మీ చేతిలోకి వస్తాయి. రూ.50 వేలలో మొదలుపెట్టగలిగే ఐదు బెస్ట్ బిజినెస్‌ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

హోమ్ ఫుడ్ బిజినెస్

ఫుడ్ బిజినెస్ చేయాలంటే రూమ్ అవసరం లేదు. కేవలం మీ వంటిట్లోనే ఆహార పదార్థాలు వండి విక్రయించవచ్చు. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులకు మీరు విక్రయించి డబ్బులు సంపాదించవచ్చు. రోజుకు మీరు 30 నుంచి 50 మందికి అందించినా నెలకు రూ.60 వేల వరకు సంపాదించవచ్చు. ఖర్చులు పోను మీకు రూ.30 వేల వరకు మిగులుతాయి. అయితే కిరాణా సరుకులకు రూ.15 వేలు, ప్యాకింగ్ మెటీరియల్స్‌కు రూ.10 వేలు, డెలివరీ రూ.15 వేలు ఖర్చు అవుతుంది. ఇక వంట పాత్రలకు రూ.10 వేలు అవుతుంది. రూ.50 వేల ఖర్చుతో మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేయవచ్చు.

ఇక మొబైల్ యాక్సెసరీస్ విక్రయం

మొబైల్ ఛార్జర్లు, ఇయర్ ఫోన్లు, పవర్ బ్యాంక్, టెంపర్డ్ గ్లాస్ వంటివి విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. ఎక్కువగా విక్రయాలు జరిగితే నెలకు రూ.25 నుంచి రూ.40 వేల వరకు మీరు సంపాదించవచ్చు. స్టాక్ ఖర్చు రూ.35 వేలు, షెల్ఫ్ రూ.10 వేలు, ప్రచారానికి రూ.5 వేలు ఖర్చు అవుతుంది.

ప్రింటింగ్, జిరాక్స్

జిరాక్స్, లామినేషన్, కలర్ ప్రింట్, స్పైరల్ బైండింగ్ వంటి వాటి ద్వారా మీరు డబ్బులు సంపాదించవచ్చు. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసుల దగ్గర మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయి. నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించవచ్చు. ప్రింటర్‌కు రూ.20 వేలు, కంప్యూటర్ రూ.20 వేలు, పేపర్, ఇంక్ రూ.10 వేలు ఖర్చు అవుతుంది.

నేచురల్ ప్రొడక్ట్స్ అమ్మకం

రాగి పిండి, కారం పొడి, సజ్జ పిండి, పసుపు, ఆర్గానిక్ బెల్లం, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ వంటి వాటివి విక్రయించే ఆదాయ పొందవచ్చు.

# పోస్టాఫీసులో టాప్ 5 సేవింగ్స్ స్కీమ్ గురించి మీకు తెలుసా..?



ఆర్థిక భద్రత, వృద్ధి కోసం ప్రభుత్వ మద్దతుగల, సురక్షితమైన పెట్టుబడి ఎంపికలు ఎల్లప్పుడూ ప్రాధాన్యతను పొందుతాయి. పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను అందిస్తుంది. ఇవి పౌరులకు సంపదను పెంపొందించుకోవడా నికి, పన్ను ప్రయోజనాలను పొందడానికి, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి, భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయి. ఈ వ్యాసం టాప్ 5 పోస్ట్ ఆఫీస్ పథకాలను వివరంగా తెలుసుకుం దాం. అందులో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ , కిసాన్ వికాస్ పత్ర , సుకన్య సమృద్ధి యోజన , పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ , సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ్రాఖీ అనేది 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. ఈ ఖాతా ను బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎవరైనా భారతీయ పౌరులు తెరవవచ్చు (ఎన్‌ఆర్‌ఐలు మినహా). ఇది సంవత్సరానికి కనీసం రూ.500 నుండి గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. ప్రస్తుత వడ్డీ రేటు సాధారణంగా 7.1% ఉంటుంది. పీపీఎఫ్ ముఖ్యమైన ప్రయోజనం ట్రిపుల్ జు (ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్) పన్ను ప్రయోజనం. సెక్షన్ 80జ కింద రూ.1,50,000 వరకు పెట్టుబడులకు పన్ను మినహాయింపు లభిస్తుంది. సంపాదించిన వడ్డీ, అలాగే మెచ్యూరిటీ మొత్తం పూర్తిగా పన్ను రహితం. 15 సంవత్సరాల తర్వాత, రూ.1,50,000 వార్షిక పెట్టుబడితో రూ.40 లక్షలకు పైగా రాబడిని పొందవచ్చు. 4వ ఆర్థిక సంవత్సరం నుండి రుణాలు తీసుకోవచ్చు. 6వ ఆర్థిక సంవత్సరం నుండి పాక్షిక ఉపసంహరణలు అనుమతి ఉంటుంద్రూ పథకం మీ పెట్టుబడిని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉంటుంది. కనీస పెట్టుబడి రూ.1,000, గరిష్ట పరిమితి లేదు. ప్రస్తుత వడ్డీ రేటు 7.5% కాగా, పెట్టుబడి మొత్తం 115 నెలల్లో రెట్టింపు అవుతుంది. ఈ పథకం 80జ పన్ను ప్రయోజనం కిందకు రాదు. సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. దీర్ఘకాలికంగా తమ డబ్బు రెట్టింపు కావాలనుకునే వారికి ఖివూ ఒక ఆకర్షణీయమైన ఎంపిక.3. సుకన్య సమృద్ధి యోజన 1, జూలై 1, అక్టోబర్ 1, జనవరి 1న) నేరుగా పెట్టుబడిదారుడి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఉదాహరణకు రూ.30 లక్షల పెట్టుబడిపై ప్రతి మూడు నెలలకోసారి రూ.61,500 వడ్డీ లభిస్తుంది. సెక్షన్ 80జ కింద పన్ను ప్రయోజనాలు కూడా అందు బాటులో ఉన్నాయి, కానీ సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ పోస్ట్ ఆఫీస్ పథకాలు వివిధ ఆర్థిక అవసరాలు, వయస్సు వర్గాలకు అనుగుణంగా రూపొందించారు. పెట్టుబడిదారులు తమ లక్ష్యాలు, రిస్క్ ం సరిపోయే పథకాన్ని ఎంచుకోవడా నికి ప్రతి పథకం లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించాలి.

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



ప్రదీప్ రంగనాథన్ నటించిన 'డ్రాగన్' చిత్రంతో హీరోయిన్ కయాదు లోహర్ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతకు ముందుకు ఈ అమ్మడు తెలుగులో అల్లూరి అనే సినిమా చేసింది. కానీ ఆ సినిమా పెద్దగా ఆకట్టుకుకొలేదు. ఇక ఈ చిన్నది ఫంకీ సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ను ఆకట్టుకుంది. కానీ ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు. ప్రస్తుతం ఆమె తమిళం, తెలుగు చిత్రసీమలలో చాలా బిజీగా ఉంది. సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. మరోవైపు తెలుగులోనూ బ్యాక్ టూ బ్యాక్ అవకాశాలు అందుకుంటుంది. ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని నటిస్తున్న ది ప్యారడైజ్ సినిమాలో కాయదు హీరోయిన్ గా నటిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా కయాదు లోహర్ చేసిన కొన్ని కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సినిమాల్లో ఆడవాళ్లను చూపించే విధానంపై కయాదు లోహర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.సినిమాల్లో మహిళలను కేవలం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించే ఐటెమ్ లా చూపించే ధోరణిని తాను ఒప్పుకోనని తేల్చి చెప్పింది కాయదు. స్పష్టం చేశారు యంగ్ హీరోయిన్ కయాదు లోహర్. కథ, పాత్ర డిమాండ్ చేస్తే పరిమితులకు లోబడి నటించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, కేవలం లైమ్ లైట్ కోసమో లేదా సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడానికో అసభ్యకరమైన సన్నివేశాల్లో నటించే ఆలోచన తనకు అస్సలు లేదని చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.అస్సాంలహీరోయిన్ కయాదు లోహర్. కథ, పాత్ర డిమాండ్ చేస్తే పరిమితులకు లోబడి నటించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, కేవలం లైమ్ లైట్ కోసమో లేదా సోషల్ో పుట్టి పెరిగినా దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో సత్తా చాటుతోంది కాయదు లోహర్. తన అందం, అభినయంతో కుర్రకారులో క్రేజ్ తెచ్చుకుందీ ముద్దుగుమ్మ. మోడలింగ్ తో కెరీర్ మొదలు పెట్టిన కాయదు లోహర్. 'టైమ్స్ ఫ్రెష్ ఫేస్' పోటీల్లో విజేతగా నిలిచి అందరి దృష్టినీ ఆకర్షించిన కయాదు ఆ తర్వాత నటనారంగం వైపు అడుగులు వేశారు. కన్నడలో 'ముగిల్‌పేటే' చిత్రంతో కెరీర్ ప్రారంభించింది ఈ ముద్దుగుమ్మ ..



## ఆడపిల్లలంటే ఆట వస్తువులు కాదు.. అలా చూపిస్తే ఒప్పుకోను

**కయాదు లోహర్**

## నాని ది ప్యారడైజ్ మూవీ రిలీజ్ డేట్ ఇదే.. మరోసారి క్లారిటీ ఇచ్చిన మేకర్స్..

టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ ది ప్యారడైజ్. న్యాచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ ఇది. దసరా సినిమాతో బాక్సాఫీస్ షేక్ చేసిన డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ఆయా షేర్ సాంగ్ నెట్టింట సంచలనం సృష్టించింది. ఇక ఇటీవల విడుదలైన ఏశనాగుల సాంగ్ ఇప్పుడు యూట్యూబ్ ను ఊపేస్తుంది. ఈ పాటకు మాస్ అడియన్స్ ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ మూవీ సాంగ్ మిలియన్ వ్యూస్ తో దూసుకుపోతుంది. ఇదిలా ఉంటే ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదల తేదీకి సంబంధించి సోషల్ మీడియాలో పలు పుకార్లు ప్రచారంలోకి రావడంతో, మేకర్స్ రిలీజ్ డేట్‌పై మరోసారి స్పష్టతనిచ్చారు. సరిగ్గా మునుపటి ప్రకటన ప్రకారమే ఈ చిత్రం సెప్టెంబర్ 24, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుందని చిత్ర బృందం స్పష్టం చేసింది.'దసరా' వంటి భారీ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత నాని -- శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ది ప్యారడైజ్' పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రంలో నాని మునుపెన్నడూ చూడని సరికొత్త, రగ్గడ్ మాస్ అవతార్‌లో కనిపించనున్నారు. ఈ సినిమాలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తుండగా, రాఘవ్ జుయాల్, సోనాలి కులకర్ణి, తనికెళ్ల భరణి, బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపిస్తారు. అంతేకాకుండా, నటి కీర్తి సురేష్, నాని నటించిన ఏశనాగుల సాంగ్ దుమ్మురేపుతుంది.తాజాగా ది ప్యారడైజ్ మేకర్స్ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. నాని సినీ ప్రయాణం 18 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన బిగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీ రిలీజ్ తేదీపై ఎలాంటి సందేహాలు అక్కర్లేదని స్పష్టం చేశారు. ముందుగా ప్రకటించిన తేదీ సెప్టెంబర్ 24న థియేటర్లలో తీసుకురానున్నట్లు ఓ వీడియోను షేర్ చేశారు. దీంతో ఈ మూవీ రిలీజ్ విషయంలో క్లారిటీ వచ్చింది.






## ఇరుముడి' సూపర్ హిట్ సాంగ్.. ఫుల్ వీడియో వచ్చేసింది..

మాస్ మహరాజా రవితేజ– శివ నిర్వాణ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ సినిమా 'ఇరుముడి'. తండ్రి, కూతుళ్ల సెంటిమెంట్ తో తెరకెక్కిన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఇరుముడి సినిమా ఇప్పటికే రూ. 200 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. రిలీజై మూడు వారాలు గడుస్తున్నా ఈ సినిమా హౌస్ ఫుల్ కలెక్షన్లతో ఆడుతుండడం విశేషం. చాలా చోట్ల ట్రాక్టర్లతో వెళ్లి మరీ థియేటర్లలో ఈ సినిమాను చూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇరుముడి సినిమాను నిర్మించారు. రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించింది. అలాగే సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాలో రవితేజ కూతురిగా నటించిన నక్షత్ర ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లింది. అలాగే కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ అందించిన ఈ పాటలు సినిమా విజయంలో కీలక పాత్రలు పోషించాయి.ఇదిలా ఉంటే ఇరుముడి సినిమా నుంచి తాజాగా మరో సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. కార్తీకమాసం ఫుల్ వీడియో పాటను ఇరుముడి టీమ్ విడుదల చేసింది. ఈ పాటకు డైరెక్టర్ శివ నిర్వాణ లిరిక్స్ అందించడం విశేషం. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ పాడడంతో పాటు కంపోజ్ చేశారు. అయ్యప్ప స్వామి భక్తి దీక్ష విశిష్టతను, ఆధ్యాత్మిక పరివర్తనను అత్యంత హృద్యంగా ఆవిష్కరిస్తూ ఈ 'కార్తీకమాసం..' నూ రూపొందించారు. మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. కాగా ఇరుముడి సినిమాలోని పాటలన్నీ చార్ట్ బస్టర్ గా నిలిచింది. ముఖ్యంగా 'మల్లెపూల పల్లకి సాంగ్'కు ఆడియెన్స్ థియేటర్లలో పూజలు, హారతులు పడుతున్నారు. ఇటీవలే ఈ సాంగ్ ఫుల్ వీడియోను కూడా రిలీజ్ చేశారు మేకర్స్.

## ఆ రోజు షూటింగ్ లో ఒక్కరు కూడా నన్ను పేరుపెట్టి పిలవలేదు.



ప్రముఖ నటుడు సాయి కుమార్ తన సినీ ప్రస్థానాన్ని, అగ్రతారలు అలాగే దిగ్గజ దర్శకులతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. ముఖ్యంగా సూపర్ స్టార్ కృష్ణ గారితో తన తండ్రికి ఉన్న సంబంధాన్ని, తానూ కృష్ణ గారితో కలిసి పనిచేసిన మధురానుభూతులను పంచుకున్నారు. తన తండ్రి, కృష్ణ గారు, శోభన్ బాబు గారు వంటి వారు దాదాపు ఒకే సమయంలో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టారని సాయి కుమార్ వెల్లడించారు. తన తండ్రి ఎన్నో చిత్రాలకు డబ్బింగ్ చెప్పేవారని, కృష్ణ గారు కూడా ఆయనతో అనేక మంచి పాత్రలు చేయించారని స్మరించుకున్నారు. కృష్ణ గారు నటించిన విజయవంతమైన చిత్రం గూఢచారి 116లో తన తండ్రి ఫైట్లు చేశారని, ఆ సినిమా పెద్ద హిట్‌గా నిలిచిందని పేర్కొన్నారు.తన సినీ జీవితం ప్రారంభంలో డబ్బింగ్‌లు చెప్పడంతో పాటు, నటుడిగా కూడా అవకాశాలు వెతుక్కున్నానని సాయి కుమార్ తెలిపారు. మురళీ మోహన్ రావు గారి దర్శకత్వంలో ఒక చిత్రంలో హోటల్ రిసెప్షనిస్ట్‌గా నటించానని, అది మంచి సినిమా అని గుర్తుచేసుకున్నారు. ఆ తరువాత, ఒక రోజు దర్శకుడు గోపాల్ గారు ఫోన్ చేసి అగ్ని పర్వతం చిత్రంలో విజయశాంతి గారి భర్త పాత్ర ఉందని, చేస్తావా అని అడిగారని తెలిపారు. వెంటనే అంగీకరించి షూటింగ్ కు వెళ్లగా, లొకేషన్‌లో ఎవరూ తనను పేరుతో పిలవకుండా "పెళ్లి కొడుకు" అని మాత్రమే పిలిచారని, ఇది తనకు ఆశ్చర్యం కలిగించిందని సరదాగా చెప్పారు. దర్శకులు రాఘవేంద్ర రావు గారు కూడా "పెళ్లి కొడుకుని రమ్మనయ్యా" అని చెప్పారని, కృష్ణ గారు వచ్చేలోపు తన షాట్లు తీయడానికి ప్రయత్నించారని వివరించారు. ఫ్రేమ్‌లోకి తను వచ్చినప్పుడు, "నువ్వేంట్రా?" అని కృష్ణ గారు అనగా, "వేషం వేషం అని నేను ఎప్పటినుంచో అడుగుతున్నాను" అని చెప్పానని అన్నారు.అప్పుడు కృష్ణ గారు గోపాల్ గారిని పిలిచి, పరుచూరి బ్రదర్స్ ను పిలిపించి, మంచి డైలాగ్స్ రాయించి, తనను సినిమాలో కొనసాగించారని సాయి కుమార్ ఆ సంఘటనను గుర్తు చేసుకున్నారు. అగ్ని పర్వతం ఒక సూపర్ హిట్ సినిమా అని తెలిపారు. తాను ముప్పలనేని శివ దర్శకత్వంలో కూడా ఒక సినిమాలో నటించానని, అలాగే ప్రముఖ నటి, దర్శకురాలు విజయనిర్మల గారి దగ్గర కూడా మంచి సినిమాలు చేశానని, ఆమె దర్శకత్వంలో పిన్ని వంటి కొన్ని మంచి చిత్రాలలో నటించానని సాయి కుమార్ పేర్కొన్నారు. శోభన్ బాబు గారితో కూడా తన సినీ ప్రస్థానంలో అనేక చిత్రాలలో నటించానని, ముఖ్యంగా పరువు ప్రతిష్ట, దోషి నిర్దోషి

## ఆ హీరోలాగా ఉండడం ఎవరి వల్ల కాదు



హీరో శ్రీకాంత్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తెలుగు సినీ చరిత్రలో సూపర్ స్టార్ కృష్ణగారి విశిష్ట స్థానాన్ని, అలాగే సినిమా నిర్మాణంలో దర్శకుడి ప్రాముఖ్యతను వెల్లడించారు. శ్రీకాంత్ కృష్ణగారి నిజాయితీని, ధైర్యాన్ని ఎంతగానో మెచ్చుకున్నారు. ఒక సినిమా విజయవంతం కాలేదని తెలిసినప్పుడు, కృష్ణగారు ఏమాత్రం సంకోచించకుండా నా సినిమా ఫ్లాప్ అయ్యింది అని స్వయంగా చెప్పేవారని గుర్తుచేసుకున్నారు. అటువంటి అరుదైన ఫ్రాంక్‌నెస్, నిజాయితీ మరెవరిలోనూ కనిపించవని శ్రీకాంత్ అన్నారు. కృష్ణగారి డేరింగ్ అండ్ డాషింగ్ స్వభావాన్ని, ఆయన చేసిన సాహసాలను, ప్రయోగాలను శ్రీకాంత్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఎక్స్పెరిమెంటల్ చిత్రాలను నిర్మించడంలో, కొత్త టెక్నాలజీని పరిచయం చేయడంలో కృష్ణగారు ఎల్లప్పుడూ ముందుండేవారని, వాటి ఫలితాలు ఎలా ఉన్నా, ఆయన వాటి గురించి క్షణం కూడా ఆలోచించకుండా ముందుకు సాగేవారని తెలిపారు. సాధారణంగా సినిమా ఫ్లాప్ అయితే, కొందరు రచయితలనో, దర్శకులనో నిందించడం చేస్తుంటారని, కానీ కృష్ణగారు అటువంటి వారికి పూర్తి భిన్నమని శ్రీకాంత్ అన్నారు.తన సినీ ప్రయాణంలో, శ్రీకాంత్ దర్శకుడి పాత్రకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. దర్శకుడిని కెప్టెన్ ఆఫ్ ది షిప్గా అభివర్ణించారు. ఒక సినిమా విజయం లేదా అపజయం పూర్తిగా దర్శకుడి చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. నటీనటులు కేవలం కథ

## ఆ సినిమా ఫ్లాప్‌తో నా ఆలోచన పూర్తిగా మారిపోయింది



ఒక సినిమా ఫ్లాప్ అయినప్పుడు అది దర్శకుల ఆలోచనలను, సినిమా తీసే విధానాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ ఓ ఇంట్రెస్టింగ్ సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఇటీవలే ఆ సినిమాను అనౌన్స్ చేశారు ఆర్జీవీ. ఇక ఆర్జీవీ చేసే వ్యాఖ్యలు సంచలనంగా మారుతుంటాయి. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆర్జీవీ మాట్లాడుతూ.. ముఖ్యంగా, ఒక ఫెయిల్యూర్ తర్వాత తన దృక్పథం ఎలా మారిపోయిందో ఆయన ఆసక్తికరంగా వివరించారు. సినిమా విజయం కేవలం స్టార్ కాంబినేషన్లపైనే ఆధారపడదనే వాస్తవాన్ని ఆయన వివరించారు.ఈ ఇంటర్వ్యూలో ఆర్జీవీ ఒక ఆసక్తికరమైన ఉదాహరణను ప్రస్తావించారు. "బాహుబలి" సినిమా నిర్మాణ సమయంలో శివగామి పాత్ర కోసం మొదట శ్రీదేవికి ఆఫర్ వచ్చిందని దర్శకుడు రాజమౌళి వెల్లడించారు. అయితే, ఒక పెద్ద స్టార్ ను తీసుకురావడం వలన అయ్యే ఖర్చులు, ఇతర అంశాల కారణంగా శ్రీదేవిని కాకుండా రమ్యకృష్ణను ఎంచుకోవలసి వచ్చిందని రాజమౌళి పేర్కొన్నారు. చివరకు, రమ్యకృష్ణ ఆ పాత్రకు ప్రాణం పోసి, ఆ పాత్ర కోసమే ఆమె పుట్టారన్నంత అద్భుతంగా నటించారని ఆర్జీవీ గుర్తుచేశారు.సరైన పాత్రకు సరైన నటుడిని ఎంచుకోవడం చాలా ముఖ్యమని వివరించారు. ఒక సినిమా ఫ్లాప్ తర్వాత తాను నేర్చుకున్న ముఖ్యమైన పాఠాలలో ఇది

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com